Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 181 విశాఖపట్నం, 29 ఏప్రియల్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

### పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా

## సాంకేతిక విద్య సిలబస్: మంత్రి బుగ్గన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరిశ్రమలు నాణ్యమైన ఉత్పత్తిని సాధించాలంటే వృత్తి నైపుణ్యత కలిగిన కార్మికుల అవసరం ఎంతైనా ఉంటుందని, ఇందుకు అనుగుణంగా ఐటిఐ, పాలిటెక్నికల్ కళాశాలల సిలబస్ లో సమూల మార్పులు తీసుకురానున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చెప్పారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ( ఫ్యాప్సీ) ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023 ప్రధానోత్సవం నగరంలోని నోవాటెల్ హెూటల్లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ ఐటిఐలలో అభ్యర్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడం లేదని, వాళ్లు కోర్సు పూర్తి చేసుకుని బయటికి వచ్చిన తర్వాత ఏ పరిశ్రమలోనూ పనిచేయటానికి వారి అర్హత సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఐటిఐలను బలోపేతం చేసి, తద్వారా అభ్యర్థులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించాలని నిర్ణయించిందని చెప్పారు. ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రయోగశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి బుగ్గన చెప్పారు. అలాగే ఆయా ప్రాంతాలలోని పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన అభ్యర్థులను తయారు చేసే విధంగా ఐటిఐ, పాలిటెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియజేశారు.

ఇదిలా ఉండగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పారిశ్రామిక ప్రగతికి ఫ్యాప్సీ ఎంతగానో కృషి చేస్తోందని అన్నారు. పరిశ్రమలకు , ప్రభుత్వానికి మధ్య ఫ్యాప్సీ వారధిగా నిలిచిందని అన్నారు. అలాగే ఆయా పరిశ్రమలు తమ తమ ఉత్పత్తులలో నాణ్యతను పెంచుకోవాలని ఆయన సూచించారు.

(మిగతా 2లో)

## మాదక ద్రవ్యాలపై సీఎం ఉక్కుపాదం



ఏపీ సీఎం జగన్ ఇవాళ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులతో స్పందన కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ అంశంపై సమీక్షించారు. డ్రగ్స్ తయారీ, రవాణా, పంపిణీలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, పోలీసులు ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు.

మాదకద్రవ్యాల విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాల పోలీసు కార్యాలయాల్లో ప్రత్యేక డివిజన్లు ఏర్పాటు చేయాలని, నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని అధికారులకు నిర్దేశించారు. ప్రతి కళాశాలలోనూ ఎస్ఈబీ టోల్ ఫ్రీ నెంబరు ప్రదర్శించాలని సీఎం జగన్

(మిగతా 2లో)

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించే విధంగా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్యాలయంలో నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో ఆయన జిల్లా ఎస్పి కె.వి. మురళీకృష్ణ తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రతి పాఠశాల, కళాశాల, స్వయం సహాయక సంఘాల సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. పారిశ్రామిక వాడలోని డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు, కూడళ్ళలో హెచ్చరిక బోర్డులు, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. అవగాహన, నిర్మాణం, తనిఖీలు పాటించినట్లయితే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి అన్నారు. ఆర్ అండ్ బి, పోలీసు, ట్రాన్స్పోర్ట్, నేషనల్ హైవేస్ శాఖలు సంయుక్తంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న స్థలాలను పరిశీలించి తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో 24 గం.లు ఆర్తో ఫిజీషియన్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.వి. మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన ప్రమాద అవకాశాలున్న ప్రదేశాలలో ముందస్తు చర్యలను చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్,

(మిగతా 2లో)

DISTRICT MANAGERS
Visakha Samacharam
Telugu Daily
is looking for dynamic persons
Who can appoint
ADVERTISEMENT FRANCHISES
& STAFF REPORTERS
at all the major cities in combined
VISAKHAPATNAM,
VIZIANAGARAM,
SRIKAKULAM,
EAST and WEST
Godavari Districts.
Salary @ Rs.20,000/-
plus perks.
Call 8247526179.

శ్రీరస్తు
శుభమస్తు
శ్రీరామాయ నమః
పరమ గురువుల దివ్యాశీస్సులతో
అవిఘ్నమస్తు




కోటి హనుమాన్ చాలీసా పారాయణ
మరియు
శ్రీరామకోటి లేఖనయజ్ఞం





బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ
గారి ఆధ్వర్యవములో...



108 మార్లు శ్రీ హనుమాన్ చాలీసా
పఠించు కార్యక్రమంలో
పాల్గొనువారి పేరు:
వయస్సు :
ఫోన్ నెంబరు :
గమనిక : పై వివరములను వాట్సాప్ ద్వారా పంపవలసిన ఫోన్ : 9160885953

శ్రీ కందాళ వేంకట సత్య శ్యామ్,
శ్రీమతి అరుణ గాయత్రి
ఫోన్ : 9160885953
శ్రీరామదూత హనుమాన్ భక్తమండలి
విశాఖపట్టణం - 17

అద్భుతమైన ఆధ్యాత్మిక
కార్యక్రమంలో పాల్గొనండి
తేది : 30-04-2023 ఆదివారం
ఉదయం 8 గంటల నుండి మ. 2 గంటల వరకు
108 మార్లు
శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం



వేదిక : ఎం.వి.భద్రం పార్కు,
డి.ఆర్.డి.ఎ. ఆఫీస్ రోడ్డు, సెక్టార్-6,
ఎం.వి.పి. కోలనీ, విశాఖపట్నం
గమనిక : ఎండవేడి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయబడినవి.
మధ్యాహ్న భోజన ప్రసాదం ఏర్పాటు చేయబడినది.
ఈ కార్యక్రమంలో పాల్గొను ఆసక్తిగలవారు ముందుగా తమ పేరును వివరములను తెలియపరచినచో వారికి సీటు రిజర్వు చేయబడును. మీ వివరములను వాట్సాప్ ద్వారా మాత్రమే 9160885953 నెంబరుకు శుక్రవారం లోగా పంపగలరు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్య సిలబస్: మంత్రి బుగ్గన

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వస్తే ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. వేర్ హౌసింగ్ ను ఇండస్ట్రియల్ సెక్టర్లోకి తీసుకువచ్చామని ఆయన తెలియజేశారు. పిసిపిఐఆర్ పరిధిలో 6 500 ఎకరాల భూమిని పారిశ్రామిక అవసరాల కోసం సిద్ధం చేసామని చెప్పారు. రాష్ట్రంలోని సహజ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ లో మన రాష్ట్రంలో ఉన్న సహజ వనరులు, మానవ వనరులు, మౌలిక సదుపాయాల గురించి దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలకు వివరించామని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన వాతావరణం ఉన్నదని గుర్తించిన పారిశ్రామికవేత్తలు ఇప్పటికే పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. కాగా రాష్ట్రంలో ఎం ఎస్ ఎం ఈ లకు చేయూతనందించాలన్న లక్ష్యంతో ఇన్సెంటివ్ లు విడుదల చేస్తున్నామని మంత్రి అమర్నాథ్ చెప్పారు. భవిష్యత్ పారిశ్రామిక ప్రగతిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందించిందని అని చెప్పారు. ఈ పాలసీలో మార్పులు, చేర్పులు చేస్తే బాగుంటుందనుకున్నవారు ప్రభుత్వానికి సలహా ఇవ్వచ్చని మంత్రి అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలకు కావలసిన సుశిక్షితులైన కార్మికులను అందజేసేందుకు స్కిల్ యూనివర్సిటీ ని కూడా ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలియజేశారు. ఇప్పటికీ 90 వేల మంది అభ్యర్థులు స్కిల్ డెవలప్మెంట్ కోసం తమ పేర్లను నమోదు చేసుకున్నారని అమర్నాథ్ వివరించారు.

సమీప భవిష్యత్తులో రాష్ట్ర ముఖచిత్రం మారబోతోందని అమర్నాథ్ చెప్పారు. వచ్చేనెల మూడో తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కు శంకుస్థాపన చేయనున్నారని, 2025 సెప్టెంబర్ నాటికి మొదటి డొమెస్టిక్ ఫ్లైట్ ఈ విమానాశ్రయంలో దిగబోతోందని, తరువాత మూడు, నాలుగు నెలల్లో ఇంటర్నేషనల్ ఫ్లైట్ భోగాపురం ఎయిర్పోర్ట్ కు వస్తుందని అమర్నాథ్ వివరించారు. అదేవిధంగా వచ్చే నెలలోనే 14 వేల కోట్ల రూపాయలతో ఋషికొండ వద్ద ఏర్పాటు చేయనున్న అదాని డేటా సెంటర్కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని ఇందులో 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలియజేశారు. అలాగే విశాఖపట్నం, భోగాపురం మధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణం కూడా త్వరలోనే శంకుస్థాపన జరగనుందని అమర్నాథ్ పేర్కొన్నారు. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా మూలపేట వద్ద 4,200 కోట్ల రూపాయలతో పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించామని, రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరి నాటికి మొదటి నౌక ఈ పోర్టుకు చేరుకుంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఇవన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రం మారుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, విశ్రాంత సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్,ఫ్యాప్సీ అధ్యక్షులు కరుణేంద్ర జాస్తి, మాజీ అధ్యక్షులు సీ.వి అచ్యుతరావు, ఉపాధ్యక్షులు కె.మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం 11 రంగాలలో రాణించిన వారికి ఫ్యాప్సీ ఎక్సెన్స్ అవార్డులు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, గుడివాడ అమర్నాథ్ అందజేశారు.

### మాదక ద్రవ్యాలపై సీఎం ఉక్కుపాదం

పేర్కొన్నారు. ఇక, 'స్పందన' కార్యక్రమానికి మెరుగైన రూపమే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం అని వెల్లడించారు. మే 9 నుంచి జగనన్నకు చెబుదాం అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇందుకోసం 1902 నెంబరును అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. సమస్యల పరిష్కారంపై నాణ్యతకు పెద్దపీట వేస్తున్నామని సీఎం జగన్ వెల్లడించారు.

### ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగించాలి

డి ఆర్ ఓ పి.వెంకటరమణ, జిల్లా రవాణా అధికారి వీర్రాజు, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రావణ్ కుమార్, డి ఆర్ డిఎ పి. డి. లక్ష్మీపతి, జిఎం డిఐసి శ్రీధర్, రవాణా, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సైన్స్ కోర్సులను అభ్యసించే ప్రతీ విద్యార్థికి మెరుగైన ఉద్యోగ అవకాశాల కల్పన దిశగా నిరంతరం పనిచేస్తున్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదర రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సైన్స్ కళాశాల ఎచీవర్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ గతేడాది కంటే అధికంగా ప్లేస్‌మెంట్ సాధించడం జరిగిందన్నారు. ఉద్యోగ సాధన, ఉద్యోగ కల్పన చేసే స్థాయికి ప్రతీ విద్యార్థి ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఆకాంక్షిస్తున్నారని, దీనిని సాకారం చేసే దిశగా ఏయూ పనిచేస్తున్న విధానం వివరించారు. సకాలంలో తరగతులు, పరీక్షలు నిర్వహించి నేడు 761 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను ఈ వేదికపై ఇవ్వడం ఆనందాన్ని ఇస్తోందన్నారు. మరొక 100 మందికిపైగా విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇంకా రావాల్సి ఉందని, మరికొన్ని సంస్థలు నియామక ప్రక్రియను సైతం కొనసాగిస్తున్నామన్నారు.

నేడు విద్యార్థి దశ నుంచి ఉద్యోగిగా నూతన బాధ్యతలను చేపట్టడం జరుగుతోందన్నారు. వాస్తవిక సమాజంలో అడుగిడే మీరంతా నిరంతర అధ్యయనం చేయడం, జ్ఞానాన్ని పెంపొందించుకోవడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా మిమ్మల్ని తీర్చిదిద్ది వర్సిటీకి అందించిన తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. విశ్వవిద్యాలయం మాది అనే భావనతో ప్రతీ విద్యార్థి ఉండాలని సూచించారు.భవిష్యత్తులో మీ జ్ఞానం, మేధస్సును విశ్వవిద్యాలయం అభ్యున్నతికి వినియోగించాలని సూచించారు. పూర్వవిద్యార్థుల సంఘంలో సభ్యులుగా చేరి వర్సిటీతో అనుబంధం కొనసాగించాలని అన్నారు. ఉన్నత విద్య మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఏయూ రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా నిలుస్తోందన్నారు.

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ గతేడాది 81 శాతం మందికి ఉద్యోగాలు లభించాయని, ప్రస్తుత సంవత్సరంలో దీనికి అధిగమిస్తామన్నారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ తల్లిదండ్రులు చేసిన త్యాగాలను గుర్తుంచుకోవాలని, వారి సమక్షంలో ఈ వేడుకలు జరపడం గర్వకారణమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను వర్సిటీ అందిస్తోందన్నారు. అనంతరం విద్యార్థులతో తల్లిదండ్రులను సత్కరింపచేసి, నియామక పత్రాలను అందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదాబివంధనం చేసారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్, ప్రిన్సిపాల్స్, డీన్స్, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుష్ కార్ట్ ద్వారా తెచ్చే చెత్తను నేరుగా వాహనానికి అందించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పుష్ కార్ట్ ద్వారా తెచ్చే చెత్తను నేరుగా చెత్త తరలించే వాహనానికి అందించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ పరిధిలోని సిరిపురం, బాలాజీ నగర్, ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు, వీఐపీ రోడ్డు, నీలపు వీధి తదితర ప్రాంతాలలో పారిశుద్ధ పనులు పై పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "క్లాప్" వాహనాలు వెళ్లేందుకు వీలు లేని ఇరుకు రోడ్లలో పుష్ కార్ట్ ల ద్వారా సేకరించిన చెత్తను క్రింద వేసి మరల దానిని లిఫ్ట్ చేయడం జరుగుతుందని, దీనివలన అధిక శ్రమతో పాటు కార్మికులు, శ్రమ, సమయం వృధా అవుతున్నందున అందుకు నేరుగా చెత్త తరలించే వాహనానికి అందించాలన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, కాలువలు ఎప్పటికప్పుడే శుభ్రం చేయాలని ఆదేశించారు. రోడ్లు శుభ్రత సరిగా చేయడం లేదని ఎక్కడ వ్యర్థాలు అక్కడే ఉన్నాయని వాటన్నింటినీ ఎప్పటికప్పుడే తొలగించాలన్నారు. కాలువలు కూడా శుభ్రపరచవలసిందిగా చెయ్యాలి. డస్ట్ బిన్ లు అన్ని నిండుకున్నాయని, డస్ట్ బిన్ లలోని ఏ రోజు చెత్త ఆ రోజు తొలగించాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖ లోని ఐటీ సెజ్ కు వస్తున్నందున ఆ ప్రాంతంలో రోడ్ కి ఇరువైపులా, మధ్యభాగంలోనూ పచ్చదనాన్ని పెంపొందించడంతోపాటు రోడ్డు పరిశుభ్రత పనులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో కంటి ఆరోగ్యం పై నిర్లక్ష్యం వద్దు

### ఎల్. వి ప్రసాద్ వైద్య నిపుణులు హిమబిందు

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** వేసవి కాలంలో ఎక్కువగా నీరు త్రాగడానికి ప్రాధాన్యత ఇస్తూ మన ఆరోగ్యం, చర్మం జుట్టు పై అధిక జాగ్రత్త తీసుకుంటాము. కానీ మన కళ్ళను తరచుగా ఊపేక్షిస్తాము. హనుమంతువాకలో గల ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ నిపుణులు మంచి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైన సూచనలు రోగులకు ఇస్తున్నారు. సూర్యుడి తీవ్రమైన వేడి గాలిలోని అధిక స్థాయి కాలుష్య కారాకులు మన కళ్ళు ఎరుపుదనం, దురద ఇన్ఫెక్షన్లకు లోనైనట్లు చేయవచ్చు. వేసవి గాలిలో మరింత ఎక్కువ దుమ్ము, కంటి ఎలర్జీలను కలిగించవచ్చు. అంతేకాక వేడి, పొడి వాతావరణం కారణంగా కంటి పై కన్నీటి పొర వేగంగా ఆవిరైపోతుంది. దీనివలన కళ్ళలో మంట చికాకు కలుగుతాయి. పొడి కళ్ళు ఉన్న రోగులు లో ఇది మరింతగా ఉంటుందని ఎల్.వి.ప్రసాద్ వైద్య నిపుణులు డాక్టర్. హిమబిందు అల్లూరి అన్నారు. వేసవిలో కళ్ళకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి, కంటి ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకూడదని కళ్ళు ఎర్రబడిన లేదా దురద పెట్టిన డాక్టర్. ను సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందనకు 28 అర్జీలు

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మధ్యాహ్నం కాకినాడ కలెక్టరేట్ స్పందన హాలులో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు కె.మనోరమ తదితరులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోగా పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ సేవలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పెన్షన్ తదితర అంశాలపై మొత్తం-28 అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోపు పరిష్కరించాలని డీఆర్వో శ్రీధర్‌రెడ్డి.. వివిధ శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

శనివారం 29-04-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. నవమి ప. 04.04 |
| నక్షత్రం | : ఆశ్లేష ఉ. 11.45 |
| వర్జ్యం | : రా. 01.02 ల 02.46 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# మే 9 నుంచి 'జగనన్నకు చెబుదాం'



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు మరింత బాధ్యతగా నాణ్యమైన సేవలు అందించేందుకు స్పందన కార్యక్రమంలో మార్పులు చేసి 'జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మే నెల 9 వ తారీఖున ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు , ఎస్పీ లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం , జగనన్న హౌసింగ్ , జగనన్న భూ హక్కు - భూ రక్ష , నాడు నేడు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రజలకు మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చే అర్జీలు జిల్లా స్థాయిలో పరిష్కారం కాని ఎడల ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా పర్యవేక్షిస్తారని అన్నారు. జగనన్న హౌసింగ్ కార్యక్రమంలో భాగంగా ఇండ్ల నిర్మాణ వేగాన్ని పెంచాలని అన్నారు . వచ్చే నెలలో సుమారు 5 లక్షల ఇండ్లు ప్రారంభిస్తున్నట్లు తెలియజేసారు. జగనన్న భూ హక్కు -భూ రక్ష మొదట ఫేసులో 2000 గ్రామాలలో భూమి వివరాలను ఖచ్చితమైన కొలతలతో భూ హక్కు పత్రాలను రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. రెండో విడత ఫేస్ టు కార్యక్రమాన్ని మే నెలలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు లో భాగంగా పాఠశాలలలో సుమారు 30 వేల క్లాస్ రూములు డిజిటల్ క్లాస్ రూములుగా మార్పు చేస్తున్నట్లు తెలిపారు. ఎండాకాలం సెలవులు సమయంలో పాఠశాలలలో మేజర్ , మైనర్ రిపేర్లు ,ఫర్నిచర్ పనులు చేయాలని అన్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే పిల్లలందరికీ జగనన్న విద్యా కానుక కిట్లు పూర్తిస్థాయిలో ఎటువంటి లోపాలు లేకుండా అందజేయాలని తెలిపారు. కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యతగా పనిచేయాలని ,జిల్లాలను ప్రగతి పథంలో నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీలు తో మాట్లాడుతూ నార్కోటిక్స్ వాడకం సంబంధించి ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించాలని డ్రగ్స్ ,గంజా కు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు ప్రతి కాలేజీ , యూనివర్సిటీలలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ వీడియోకాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున,జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డిఆర్ఓ ఎస్ శ్రీనివాస్ మూర్తి, ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్, డిప్యూటీ కలెక్టర్లు, పిడి హౌసింగ్,ఎడి సర్వే , డీఈఓ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పుణ్యక్షేత్రాలు దర్శించుకోవాలా? పూరీ-కాశీ-అయోధ్య ప్యాకేజీ వివరాలివే..

దేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని చాలా మందికి ఉంటుంది. కానీ అందరికీ సాధ్యపడదు. ఎందుకంటే తెలియని రాష్ట్రంలో హోటల్ బుక్ చేసుకోవటం, సందర్శనీయ స్థలాలను చేరుకోవడం సవాలుతో కూడుకున్న వ్యవహారం. అలాంటి వారి కోసమే పుణ్య క్షేత్ర యాత్ర పేరుతో ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఓ ప్యాకేజీని తీసుకొచ్చింది. కాశీ, గయ, పూరీ వంటి క్షేత్రాలను దర్శించుకోవటానికి వీలు కల్పిస్తోంది. హోటల్ బుకింగ్‌తో పాటు మూడు పూటలా ఆహారం వంటి సదుపాయాలను కల్పిస్తోంది. సికింద్రాబాద్ నుంచి ఇప్పటికే రెండు యాత్రలు పూర్తయ్యాయి. మరో విడత యాత్రకు బుకింగ్‌లు మొదలయ్యాయి. ఒకవేళ మీరూ ఈ వేసవిలో పుణ్యక్షేత్రాల్ని దర్శించుకోవాలనుకుంటున్నారా? అయితే తొమ్మిది రోజుల పాటు సాగే ఈ టూర్ ప్యాకేజీ విశేషాలపై లుక్కేయండి..

పుణ్యక్షేత్ర యాత్ర పేరుతో ఐఆర్‌సీటీసీ ఈ టూర్ ప్యాకేజీని అందిస్తోంది. తదుపరి విడతగా మే 13, 27 తేదీల్లో యాత్ర ప్రారంభం కానుంది. మే 13కు సంబంధించి టికెట్ల విక్రయాలు పూర్తవ్వగా.. 27వ తేదీకి పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వివిధ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. సికింద్రాబాద్, కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, విశాఖపట్నం, విజయనగరం స్టేషన్లలో యాత్రికులు ఈ రైలు ఎక్కొచ్చు. పుణ్యక్షేత్రాల దర్శనం అనంతరం మళ్లీ ఆయా రైల్వే స్టేషన్లలో దిగొచ్చు. ఈ టూర్ మొత్తం తొమ్మిది రాత్రులు ఎనిమిది పగళ్లు కొనసాగుతుంది. టూటైర్ ఏసీ, త్రీటైర్ ఏసీ, స్లీపర్ క్లాసుల్లో ప్రయాణానికి టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

**టూర్ సాగేదిలా..**

మెదటి రోజున సికింద్రాబాద్ నుంచి యాత్ర ప్రారంభమవుతుంది. కాజీపేట, ఖమ్మం, విజయాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట గుండా ప్రయాణిస్తుంది. ఈ ప్రాంతాల్లో ఉండే వారు అక్కడ నుంచే యాత్రను మొదలుపెట్టవచ్చు.

రెండో రోజు పెందుర్తి, విజయనగరం గుండా ప్రయాణించి మాల్తీపాట్పూర్‌కు ఉదయం 9:30 గంటలకు చేరుతుంది. అక్కడ నుంచి పూరీ చేరుస్తారు. ముందుగానే బుక్ చేసిన హోటల్‌లో బస ఉంటుంది. జగన్నాథుని దర్శించుకుని ఆ రాత్రి పూరీలోనే బస ఉంటుంది.

మూడో రోజు అల్పాహారం ముగించుకొని ప్రపంచ ప్రసిద్ధికెక్కిన కోణార్క్‌లోని సూర్యదేవాలయాన్ని సందర్శించుకొని తిరిగి మాల్తీపాట్పూర్ రైల్వే స్టేషన్‌కు చేరుస్తారు. అక్కడ నుంచి గయకు ప్రయాణం మొదలవుతుంది.

నాలుగోరోజు ఉదయం 8:30 గంటలకు గయకు చేరుకొంటారు. ఉదయం హోటల్‌లోనే అల్పాహారం తీసుకున్నాక విష్ణుపాద దేవాలయాన్ని చూశాక వారణాసికి ప్రయాణమవుతారు.

ఐదో రోజు ఉదయం 6 గంటలకు వారణాసి చేరుకుంటారు. అక్కడే హోటల్లో అల్పాహారం ముగించుకొని కాశీనాథుని పుణ్యక్షేత్రం, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణాదేవీ ఆలయాల దర్శనం ఉంటుంది. సాయంత్రం గంగా హారతిని ప్రత్యక్షంగా వీక్షించి ఆ



రోజు రాత్రే అయోధ్యకు బయలుదేరుతారు.

శ్రీరాముని జన్మస్థానమైన అయోధ్యకు ఆరో రోజు చేరుకుంటారు. ఆ రోజు శ్రీరాముడు, హనుమంతుని ఆలయాలు దర్శించుకుంటారు. సాయంత్రం సరయూ హారతిని కళ్లారా వీక్షించి ప్రయాగ్‌రాజ్‌కు పయనమవుతారు.

ఏడోరోజు ఉదయం ఐదు గంటలకు ప్రయాగ్‌రాజ్ చేరుకుంటారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం అక్కడ హనుమంతుని ఆలయం, శంకర్ విమన్ మండపాన్ని సందర్శిస్తారు. త్రివేణి సంగమాన్ని చూసి తిరుగు ప్రయాణమవుతారు.

ఎనిమిదో రోజు విజయనగరం, పెందుర్తి, సామర్లకోటకు యాత్రా రైలు చేరుకుంటుంది.

తొమ్మిదో రోజు రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, ఖమ్మం, కాజీపేట ప్రాంతాల గుండా ప్రయాణించి రాత్రి 7:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకోవటంతో యాత్ర పూర్తవుతుంది.

**ప్యాకేజీ ఛార్జీలు..**

700 సీట్లు ఉన్న ఈ రైల్లో ఒకరు ప్రయాణించాలంటే కంఫర్ట్‌లో రూ. 34,010బీ స్టాండర్డ్‌లో రూ.25,770బీ ఎకానమీ క్లాస్‌లో రూ.16,625 చెల్లించాలి.

5 నుంచి 11 ఏళ్ల మధ్య వయసున్న పిల్లలకైతే కంఫర్ట్‌లో రూ.30,015బీ స్టాండర్డ్‌లో రూ.23,815బీ ఎకానమీ క్లాస్‌లో రూ.14115 చెల్లించాలి.

ట్విన్ షేరింగ్, ట్రిపుల్ అక్యుపెన్సీ బట్టి ఛార్జీలు వేరువేరుగా ఉంటాయి.

**ప్యాకేజీలో ఏమేం ఉంటాయ్?**

ఎంచుకున్న ప్యాకేజీని బట్టి రైల్లో 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ క్లాస్ ప్రయాణం ఉంటుంది.

ప్యాకేజీని బట్టి ప్రయాణానికి ఏసీ వాహనం సమకూరుస్తారు.

ఉదయం కాఫీ, అల్పాహారం, భోజనం ఉచితంగా అందిస్తారు.

ఐఆర్‌సీటీసీ టూర్ మేనేజర్లు మీతో పాటే ప్రయాణిస్తారు. మీకు ఎటువంటి అవసరమున్నా వారే సహాయం చేస్తారు.

పర్యాటక ప్రదేశంలో ఎక్కడైనా ప్రవేశ రుసుములు ఉన్నా, బోటింగ్ వంటివి ఉంటే వ్యక్తులే చెల్లించాలి.

రూమ్ సర్వీస్ వంటి వాటికి ప్రయాణికులే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

ప్యాకేజీలో లేని ప్రదేశాలను సందర్శించాలన్నా, గైడ్‌ని నియమించుకోవాన్నా యాత్రికులే చూసుకోవాలి.

**టికెట్ల రద్దు వివరాలు..**

ఐఆర్‌సీటీసీ క్యాన్సిలేషన్ పాలసీ ప్రకారం.. యాత్రకు 15 రోజుల ముందు టికెట్‌ను క్యాన్సిల్ చేసుకుంటే ఒక్కో టికెట్‌కు రూ.250 క్యాన్సిలేషన్ ఛార్జీగా నిర్ణయించారు. అదే 8 నుంచి 14 రోజుల్లోపు అయితే టికెట్ మొత్తం ధరలో 25 శాతంబీ 4 నుంచి 7 రోజుల్లోపు అయితే 50 శాతం డబ్బును మీ టికెట్ ధర నుంచి మినహాయిస్తారు. ప్రయాణానికి నాలుగు రోజుల ముందు టికెట్ క్యాన్సిల్ చేస్తే ఎలాంటి తిరిగి చెల్లింపులూ ఉండవు.

విశాఖ సమాచారమ్
శనివారం 29-04-2023

# నిజమైన నాయకుడు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి కాషాయ వేషధారణలో కేవలం "సన్యాసి" మాత్రమేనని చాలా మంది అనుకుంటారు.

అజయ్ మోహన్ బిష్ట్ - పదవీ విరమణ తర్వాత యోగి ఆదిత్యనాథ్ - ఉత్తరాఖండ్ దేవభూమిలో జన్మించారు.

HNB గర్వాల్ యూనివర్సిటీ చరిత్రలో అత్యధిక మార్కులు (100%). యోగి గణిత విద్యార్థి, అతను బి.ఎస్.సి గణితం బంగారు పతకంతో ఉత్తీర్ణత సాధించాడు.

1972లో ఉత్తరాఖండ్‌లోని దేవభూమి లోని వెనుకబడిన పంచూర్ గ్రామంలో చాలా పేద కుటుంబంలో జన్మించారు. అతనికి ఇప్పుడు 50 ఏళ్లు.

భారత సైన్యంలోని పురాతన గూరా రెజిమెంట్ యొక్క ఆధ్యాత్మిక గురువు.

నేపాల్‌లో యోగి మద్దతుదారుల పెద్ద సమూహం, యోగిని గురు భగవాన్‌గా ఆరాధిస్తారు.

మార్షల్ ఆర్ట్స్‌లో అద్భుతమైన నైపుణ్యం. ఏకకాలంలో నలుగురిని ఓడించిన రికార్డు.

సుప్రసిద్ధ ఈతగాడు. ఎన్నో పెద్ద నదులను దాటారు. కంప్యూటర్‌ను కూడా ఓడించే అకౌంటింగ్ నిపుణుడు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శకుంతలా దేవి కూడా యోగిని మెచ్చుకున్నారు!

రాత్రిపూట కేవలం నాలుగు గంటల నిద్ర. అతను ప్రతిరోజూ ఉదయం 3:30 గంటలకు లేస్తాడు. యోగా, ధ్యానం, గోసేవ, పూజ అతని రోజువారీ దినచర్య.

రోజుకు రెండు సార్లు మాత్రమే తింటారు..

పూర్తిగా శాఖాహారం. ఆహారంలో దుంపలు, వేర్లు, పండ్లు మరియు దేశీయ ఆవు పాలు ఉంటాయి. అతను ఇప్పటి వరకు ఏ కారణం చేత ఆసుపత్రిలో చేరలేదు.

యోగి ఆదిత్యనాథ్ ఆసియాలోని అత్యుత్తమ వన్యప్రాణి శిక్షకులలో ఒకరు, అతనికి వన్యప్రాణులంటేే చాలా ఇష్టం.

యోగి కుటుంబం అతను ఎంపీ లేదా ముఖ్యమంత్రి కాకముందు ఎలాంటి స్థితిలో ఉందో ఇప్పటికీ అలాగే జీవిస్తోంది. సంవత్సరాల క్రితం పదవీ విరమణ తీసుకున్న తర్వాత యోగి ఒక్కసారి మాత్రమే ఇంటికి వెళ్లారు.

యోగికి ఒకే బ్యాంకు ఖాతా ఉంది మరియు అతని పేరు మీద భూమి ఆస్తి లేదు లేదా అతనికి ఎటువంటి ఖర్చులు లేవు. వారు తమ సొంత జీతం నుండి వారి ఆహారం మరియు బట్టలు ఖర్చు చేస్తారు మరియు మిగిలిన డబ్బును సహాయ నిధిలో జమ చేస్తారు.

ఇది యోగి ఆదిత్యనాథ్ ప్రొఫైల్. భారతదేశంలో నిజమైన నాయకుడి ప్రొఫైల్ ఇలా ఉండాలి. అటువంటి సాధువులే భారతదేశాన్ని మళ్లీ ప్రపంచ గురువుగా మార్చగలరు. అటువంటి వ్యక్తులను దేవుడు తన మాధ్యమంగా భూమిపైకి పంపే అవతారాలు అంటారు.

# పెత్తందారుల ముసుగులో పేదల ద్రోహి జగన్ : కొణతాల వెంకటరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ మోహన్ రెడ్డి కప్పుకొని ఉన్న అవుతోలు తొలగిపోయి సింహం బయటపడిందని దాని క్రూరత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని, ఇకనైనా దుష్ప్రచారాలు,, కుంభకోణాల బాట విడనాడి ప్రజాస్వామ్య మార్గంలోకి రాకపోతే, మీ దోపిడీ అరాచకాలుపై పట్టభద్రులు ఎన్నికల్లో శాంపిల్ మాత్రమే చూపించారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు సునామీ చూపిస్తారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. జగన్ తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం, రోడ్డుమీద నడవకుండా గాల్లో చక్కర్లు కొట్టడం ఎదుటి వారి వయసు గురించి మాట్లాడటం జగన్ రెడ్డి నైజం అని, అబద్ధాలు, కుంభకోణాలనే దిబ్బపై కూర్చుని, శ్రమ శక్తిని నమ్ముకుని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన, చంద్రబాబు నాయుడు పై పెత్తందారులతో పోరాటం చేస్తున్నానని చెప్పిన జగన్ రెడ్డి మించిన, పెత్తందారుడు గజదొంగ రెండు తెలుగు రాష్ట్రాల్లో మరెవరో లేరని వెంకటరావు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పేదల సంక్షేమానికి రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందని, అందువలనే తెలుగుదేశం పాలనలో పేదరికం తక్కువగా ఉన్న కేరళ గోవా తర్వాత ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలోకి వచ్చిందని, జగన్ రెడ్డి పాలనలో పేదరికం ఎనిమిదో స్థానానికి దిగజారిపోయిందని, దీనికి కారణం జగన్ రెడ్డి ఇచ్చే సంక్షేమ కార్యక్రమాల కన్నా ఆయన చేస్తున్న దోపిడీ మంత్రులు ఎమ్మెల్యేలు వైసీపీ నాయకులు దోపిడీయే కారణమని సోషియా ఎకనామిక్ సర్వేలో స్పష్టంగా ప్రచురించారని వెంకటరావు అన్నారు. జగన్ రెడ్డి పై 31 క్రిమినల్ కేసులు ఉంటే అందులో 24 కేసుల్లో సెక్షన్ 420 కేసులే. భిన్నాభిప్రాయాన్ని సహించ లేకపోవడం, అడ్డగోలు దోపిడీ చేయడం, భూకబ్జాలు ఇసుక గ్రావెల్ దోపిడి, హత్యలు చేయించడం, విధ్వంసాలు చేయడం తాన అనుకున్నదే జరగాలని పెత్తందారి లక్షణాలు, ఈ లక్షణాలకు నిలువెత్తు రూపమే జగన్ రెడ్డి కాదా అని వెంకటరావు ప్రశ్నించారు. జగన్ రెడ్డి అబద్ధాలు, నంగనాచి మాటలు నమ్మి మోసపోయి ఒక అవకాశం ఇచ్చిన జనం మరోసారి మోసపోతారు అనుకోవడం ఆయన భ్రమ. తన తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అనుసరించిన మార్గంలోనే ఎదుటి వ్యక్తిలను భయపెట్టడం, అక్రమ కేసులు బనాయించడం, సిబిడి ని తన గుప్పిట్లో పెట్టుకుని ఎదురు తిరిగిన వారిపై పోలీస్ స్టేషన్లో టార్చర్ పెట్టడం ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడు తున్నారని, జగన్ రెడ్డి చర్యలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, బడుగు బలహీన హరిజన గిరిజలను వేధించడం, హత్యలు మానభంగాలు వంటివి వైసిపి నాయకులు చేసినప్పటికీ చర్యలు లేకపోవడం ఎస్సీ ఎస్టీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించడం జగన్ రెడ్డి ప్రభుత్వం లోనే చూస్తున్నామని వీటన్నింటికీ కారణం జగన్ రెడ్డిలో ఉన్న పెత్తందారీ వ్యవస్థ కారణమని దీనికి మూల్యం త్వరలోనే చెల్లించుకోవలసి వస్తుందని జగన్ రెడ్డిని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నీపై నమ్మకం పోయిందని నీవే మా దరిద్రం అని ప్రజలు అనుకుంటున్నారని వైసీపీ పార్టీ తెరమరు గవ్వడం ఖాయమని వెంకటరావు అన్నారు.

# అర్హులైన వారందరికీ జగనన్న గృహాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అర్హులైన వారందరికీ జగనన్న కాలనీలలో ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని, ఇల్లు నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వ ఆర్థిక సహకారం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి మండలం రొంగలవానిపాలెం గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు.

ఈ గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరిస్తామని గ్రామస్తులకు చెప్పారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? లేదా? అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక కారణంగా పథకాలందనివారు మంత్రి అమర్నాథ్ ను కలిసి వారి సమస్య చెప్పుకున్నారు. సంబంధిత అధికారులను పిలిచి వీలైనంతవరకు అందరికీ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవరత్నాల రూపకర్త జగన్మోహన్ రెడ్డికి ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతోందని, దీంతో ప్రతిపక్షాలకు చాప చుట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో జనం ఆనందంగా ఉంటే సహించలేని విపక్షాలు పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధిపరిచేందుకు తాను కృషి చేస్తున్నానని, తద్వారా వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నామని అమర్నాథ్ తెలియజేశారు. రాష్ట్రంలో అనకాపల్లికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా అనేక కార్యక్రమాలను రూపకల్పన చేస్తున్నామని, ప్రజా విశ్వాసం తమకు ఉన్నంతవరకు ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా, ఏమి చేయలేవని అమర్నాథ్ అన్నారు. ఇటీవల జరిగిన పారిశ్రామిక సదస్సులో అనకాపల్లి నియోజకవర్గానికి లక్ష ఇరవై ఒక్క కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకువచ్చామని, తెలుగుదేశం ప్రభుత్వం ఏనాడైనా అనకాపల్లి ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఆలోచించిందా? అని ఆయన ప్రశ్నించారు.

# తుమ్మపాలలో ఇంటింటికి కుళాయిలు - ప్రారంభించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జల జీవన్ మిషన్ లో భాగంగా కోటి 51 లక్షల రూపాయలతో తుమ్మపాల గ్రామంలో చేపట్టిన ఇంటింటికి కుళాయిలు కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం ప్రారంభించారు. ఈ కుళాయిల ద్వారా నీటి సరఫరా కోసం 200 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ ను ఇప్పటికే నిర్మించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ చుట్టూ ఏర్పాటుచేసిన వాకింగ్ ట్రాక్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించి, ఆ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ ను వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు సత్కరించారు.

# ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి నిరసన సెగ



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** గిరిజన చట్టాలు, హక్కులను అతిక్రమించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతులను నిరసిస్తూ గిరిజనులు ఉద్యమిస్తున్న క్రమంలో జగనన్నే మా భవిష్యత్తు, నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమాలతో గడపగడపకు వెళ్లిన పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కి గిరిజనుల నుంచి నిరసన సెగ తగిలింది. మండలంలోని గొందిపాకల పంచాయతీ, కొయ్యూరు మండల సరిహద్దు ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమం నడుస్తుంది. ఈ క్రమంలో పలుమార్లు సిపిఐ, సిపిఎం ల ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో సమావేశాలు నిర్వహించిన విషయం విధితమే. ఈ క్రమంలో ఆ గ్రామాల పర్యటనకు వెళ్లిన భాగ్యలక్ష్మిని ఆ ప్రాంత ప్రజలు అడ్డుకున్నారు. వైకాపా గొందిపాకల సచివాలయ కన్వీనర్ పాటుకూరి బెన్నాస్వామి, ఎంపీటీసీ సభ్యుడు తాంబేల మోహన్ రావు ల ఆధ్వర్యంలో మంగళ, బుధవారాలలో ఆ పంచాయతీలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా తమ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే తమ గ్రామాలు తొలగించే పరిస్థితి ఉండడం వలన తామంతా నిర్వాసితులం కావడమే గాక భూమి, పచ్చని అటవీ ప్రాంతం, కాఫీ, మిరియాలు తోటలతో పాటు వాతావరణం కలుషితం అయ్యే ప్రమాదం ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆమె ముందు ఆందోళన చేపట్టారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే 32 గిరి గ్రామాలు ముంపుకు గురై గిరిజనులు నిర్వాసితులయ్యే ప్రమాదం ఉందని దీనిపై గిరిజన మహిళగా, ప్రజా ప్రతినిధిగా ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయంపై చట్టసభలలో గిరిజనుల గలాన్ని వినిపించాలని, ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అనుమతులను నిలుపుదల చేయాలని ఆమెను నిలదీశారు. స్పందించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి 32 గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, పెద్దలు తనతో వస్తే అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు వినతి పత్రం సమర్పించి హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరుగుతున్న నష్టాన్ని క్లుప్తంగా వివరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, అదే క్రమంలో ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్తానని ఆ ప్రాంత ప్రజలకు ఆమె హామీ ఇచ్చారు.

# కుంచంగిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం కుంచంగి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం ప్రారంభించారు. ఈ గ్రామంలో నాడు నేడు పథకం కింద 23 లక్షల రూపాయలతో నిర్మించిన మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే 45 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన డ్రైన్లు, రోడ్లను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. అదేవిధంగా రొంగలివానిపాలెంలో 10.43 లక్షల రూపాయలతో నిర్మించిన 20 కిలో లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

# పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 21న ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి పిడుగు పడి మండలంలోని బెన్నవరం పంచాయతీ పోతురాజు గుమ్మల గ్రామానికి చెందిన వంతల శంబు నాయుడు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే. జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు తో కలిసి ఆ పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జి వంపూరు గంగులయ్య పోతురాజు గుమ్మల గ్రామాన్ని సందర్శించి పిడుగుపాటుకు గురై మరణించిన సంబు నాయుడు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగుపాటుకు గురై సంబు నాయుడు మృతి చెందడం బాధాకరమని అన్నారు. సంబునాయుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ మధ్యకాలంలో పిడుగుపాటుకు అనేకమంది మృత్యువాత పడడమే కాకుండా మూగజీవులు కూడా మృతి చెందడం బాధాకరమన్నారు. గిరిజన రైతులు పశువులను మేపేందుకు అటవీ ప్రాంతానికి వెళ్ళినప్పుడు వర్షం కురిసే సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాడుబడిన గృహాల చెంతకు తల దాచుకోవడానికి వెళ్లే క్రమంలో ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ లీగల్ అడ్వైజర్ దేపూరు రాజు, సందేశ్, చిట్టిబాబు, నాయక్, సూరిబాబు, అశోక్, హరీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సంస్థల ద్వారా మజ్జిగ పంపిణీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థాన్ రైల్వే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని బస్టాండ్ దగ్గర ఏప్రిల్ 15 నుంచి నిరంతరం ప్రయాణికులకు చల్లని మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమం జూన్ మొదటి వారం వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమం కింద ప్రతిరోజూ 1000 మందికి పైగా చల్లటి మజ్జిగను అందజేస్తున్నారు. రైల్వే ఏరియా కమిటీ కన్వీనర్ పి మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుచుకున్న డైట్ విద్యార్థి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి డైట్ కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.కే.లలితేశ్వరరావు కు పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి గెలుపొందాడు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పదవ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఇంటర్ డిస్టిక్ సబ్ జూనియర్ ,జూనియర్, మాస్టర్స్ పురుషులు, మహిళల పవర్ లిఫ్టింగ్ , బెంచ్ ప్రెస్ చాంపియన్షిప్ 2023 ఏయూ జిమ్నాయిజం లో శని,అదివారాలు జరిగాయి. ఈ పోటీలలో పురుషుల 93 కేజీల విభాగంలో ఎం.కే.లలితేశ్వరరావు ద్వితీయ బహుమతి వచ్చిందని కళాశాల యాజమాన్యం శ్రీ దాడి రత్నాకర్ గారు మరియు ప్రిన్సిపాల్ సి.హెచ్.నరసింహ గారు తెలియజేశారు. ఇటువంటి పోటీల్లో పాల్గొనడానికి కళాశాల ఎప్పుడు తోడ్పడుతుందని మరియు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని సహకరిస్తామని తెలియజేశారు భవిష్యత్తులో మరెన్నో మెడల్స్ సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, మరియు ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ రామ్ కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ల మంజూరుకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ



విజయనగరం: 2023-2024 కాలపరిమితికి గాను జారీ చేయు అక్రిడిటేషన్లకు సంబంధించి ఆన్ లైన్ ప్రక్రియ మొదలైనట్లు, జిల్లాలోని సంబంధిత పాత్రికేయులకు దరఖాస్తు సమర్పించుకొనేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.38లో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా అర్హత కలిగిన ఆయా పత్రికలు, టీవీలు, న్యూస్ ఏజెన్సీలకు చెందిన ప్రతినిధులు, వెటరన్, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు ఈ నెల 28వ తేదీ నుంచి మే నెల 15వ తేదీలోగా www.ipr.ap.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్ ప్రక్రియలో దరఖాస్తులను సమర్పించాలని పేర్కొన్నారు. సదరు జీవో మేరకు జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, అవసరమైన డాక్యుమెంట్లు పీడీఎఫ్ ఫార్మాట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, దరఖాస్తుదారు సంతకం కూడా ఆన్ లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియ అనంతరం సంబంధిత అప్లికేషన్ ప్రింట్ తీసి, వాటితో పాటు అప్లోడ్ చేసిన డాక్యుమెంట్లు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి, విజయనగరం వారి కార్యాలయంలో మే నెల 16వ తేదీలోగా అందజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

వెబ్ సైట్లో పేర్లు యాడ్ చేయించుకోవాలంటే ఆయా పత్రికలు, టీవీల పేర్లు వెబ్ సైట్లో యాడ్ చేయించుకొనేందుకు జీవో నెం.38లో పేర్కొన్న మాదిరిగా టీవీ సంస్థలైతే తాజా వార్షిక పన్ను చెల్లింపు పత్రాలు, ఐబీ లైసెన్స్, పత్రికలైతే ఆర్.ఎన్.ఐ. సర్టిఫికేట్, ఆర్.ఎన్.ఐ.కు సమర్పించిన తాజా వార్షిక పన్ను చెల్లింపు నఖలు కాపీ, పేజీల సంఖ్య, సర్క్యులేషన్ వివరాలతో కూడిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కేబుల్ టీవీలకు సంబంధించి కేబుల్ టీవీ యాక్టు - 1995 నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ సమర్పించాలని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు రజనీకాంత్

విజయవాడ పోరంకిలో టీడీపీ నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు దక్షిణాది సినీ సూపర్ స్టార్ రజనీకాంత్ హాజరైన సంగతి తెలిసిందే. దీనిపై ఏపీ మంత్రి అంబటి రాంబాబు స్పందించారు.

"భారతదేశంలో ఎంతో ప్రముఖుడైన నటుడు రజనీకాంత్ గారు ఇవాళ విజయవాడ వచ్చారు. గతంలో ఎన్టీఆర్ చేసిన ప్రసంగాలను, ఆయనపై వచ్చిన పుస్తకాలను రజనీకాంత్ ఈ శతజయంతి కార్యక్రమంలో ఆవిష్కరిస్తారని నేను విన్నాను. రజనీకాంత్ రాజకీయాలకు అతీతంగా, ఎన్టీఆర్ పై ఉన్న గౌరవంతోనే ఈ కార్యక్రమానికి వచ్చారని భావిస్తున్నాను. లేకపోతే, ఎన్టీఆర్ తో కలిసి నటించానన్న భావనతోనో రజనీకాంత్ ఈ కార్యక్రమానికి వచ్చినట్టు అనుకుంటున్నాం. లేక, సహనటుడు బాలకృష్ణతో ఉన్న సంబంధాల వలన ఆయన ఇక్కడికి వచ్చి ఎన్టీఆర్ కు నివాళులు అర్పిస్తారని భావిస్తున్నాం.

ఎన్టీఆర్ వంటి వ్యక్తికి శతజయంతి ఉత్సవాలు జరపడం తెలుగువారందరికీ హర్షణీయమైన విషయమే. అయితే ఇక్కడ విషయం ఏమిటంటే... ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరిపే హక్కు చంద్రబాబునాయుడుకు మాత్రం లేదు. ఈ విషయాన్ని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను" అని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# పద్మశాలీల రథసారథి : ప్రగడ కోటయ్య



చీమకుర్తి చేనేత పారిశ్రామికుల సహకార విక్రయ సంఘం మెయిన్ రోడ్డు చీమకుర్తి అధ్వర్యంలో వారి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మాజీ రాజసభ సభ్యులు ప్రగడకోటయ్య విగ్రహం ఆవిష్కరణ సభ లో రాష్ట్ర చేనేత సంఘీయుల నాయకులు పంచుమర్తి లక్ష్మి భీమేష్ పాల్గొని ప్రస%శీ%గించారు. ముందుగా ప్రగడకోటయ్య గారి విగ్రహానికి వారి కుమారుడు ప్రగడ వెంకట శేష శాయన్ దంపతులతో కలిసి పూల మాల వేశారు.

అనంతరం జరిగిన బహిరంగ సభ లో ప్రసంగిస్తూ ఉమ్మడి రాష్ట్రము లో పెద్దలు కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు ప్రగడ కోటయ్య గార్ల నేతృత్వం పద్మసాలీయూల ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారు అని పేర్కొంటూ, మరి రెండు వేల పద్నాలుగులో రాష్ట్రము విడిపోయి తరువాత సుమారు ఇరవై అసెంబ్లీ నియోజకవర్గములలో కీలక ఓటు బ్యాంకు, మరియు రాష్ట్ర వ్యాప్తముగా జనాభా కలిగిన బి. సి సామాజిక వర్గం లో కీలమైన మన పద్మ శాలీయూ ల ఆర్థిక అభివృద్ధికి మనము అందరం ఒక్కటి గా ఉండి రాబోయే ఎన్నికల్లో మన సత్తా చాటాలి అని, అందుకే ఇప్పటి నుండే రాష్ట్ర ప్రభుత్వం మనకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలి అని కోరాలిసిన అవసరం ఉన్నది అని, ముఖ్యం గా రాజధాని ప్రాంతం లో మనకి ఇరవై ఐదు ఎకరాలు కేటాయించిన యడల, నేను నార్త్ అమెరికా పద్మశాలీయూ ల సంఘం వారితో మాట్లాడి మన అభివృద్ధికి భవననిర్మాణం కోసమే నా వంతుగా కృషి చేస్తాను అని పేర్కొన్నారు. అంతే కాదు ఈ రాష్ట్రము లో మన వారి అభివృద్ధికి %మీవీజు% ల స్థాపన కోసమే రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడతాను అని తెలిపారు. ఈ రాష్ట్రము లో ఉన్న మనము మన కోసమే పనిచేసిన కుల భా%శీ%ధవుడు మాజీ రాజ్యసభ సభ్యులు ప్రగడ కోటయ్య గారి ఆశయాలు ముందుకు తీసుకుపోవడానికి వేదికమీద ఉన్న పెద్దలు అందరూ సహకారాన్ని అందించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మురుగుడు హనుమంతరావు- ఎమ్మెల్సీ, గంజి చిరంజీవి - చైర్మన్ ఆఫ్కో, జింకా విజయలక్ష్మి - ఛైర్పర్సన్ పద్మశాలీ కార్పొరేషన్, బడిగించల చంద్రమౌళి- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. మరియు వైఎస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కొండ వెంకటమోహన్ రావు వారి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఆగస్టు 15 నాడు జెండా ఎగరవేయడానికి మరియు జనవరి 26 నాడు జెండా ఆవిష్కరించడానికి తేడా ఏంటో తెలుసా..?

ఆగస్టు 15, 1947న స్వేచ్ఛా వాయువులు పీల్చుతూ భారతదేశం స్వాతంత్ర్యం పొందింది. అందుకే, ప్రతి ఏటా ఈ తేదీన స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ తేదీన దేశవ్యాప్తంగా జెండా ఎగురవేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. అలాగే 1950 జనవరి 26న దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా.. ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ఈ రోజున దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకుంటాం.

అయితే ఆగస్టు 15న జెండా ఎగరవేయడానికి.. జనవరి 26న జెండా ఆవిష్కరించడానికి మధ్య చిన్న తేడా ఉంది.

ఆ తేడా ఏమిటో తెలుసుకుందాము?

ప్రతి సంవత్సరం ఆగస్టు 15న దేశ ప్రధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

ఆగస్ట్ 15 రోజున, జాతీయ పతాకాన్ని స్తంభం దిగువన కడతారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిందని సూచించడానికి త్రివర్ణ పతాకాన్ని పైకి లాగుతారు.లి మొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున బ్రిటిష్ దేశ జెండాను దింపుతూ మన దేశ జెండాను పైకి ఎగురవేశారు. స్వాతంత్ర్యం వచ్చిందని తెలియజేయడానికి ఇలా త్రివర్ణ పతాకాన్ని పైకి లాగి ఎగురవేస్తారు. ఇది కొత్త దేశ ఆవిర్భావానికి ప్రతీకగా నిలుస్తుంది.

గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా లిత్రివర్ణ పతాకాన్ని పైభాగంలో కట్టి, పైకి లాగకుండా విప్పుతారు. ఇలా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా ఇప్పటికే దేశం స్వతంత్రంగా ఉందని తెలియజేస్తారులి. ఈ రెండు తేదీలలో జెండాను రెపరెపలాడిస్తారు.

గమనిక: ఇక్కడ జనవరి 26 నాడు జెండాను already కర్ర/పోల్ కి పైన కట్టి ఉంచుతాము కనుక ఆగస్ట్ 15 లాగా జెండాను కింది నుండి పైకి లాగము అనేది గమనించాలి ).

దేశ పౌరుల ప్రతినిధి, భారత పార్లమెంటుకు ప్రజలచే నేరుగా ఎన్నికైన దేశ ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవం రోజున జండా ఎగురవేయడానికి.. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడానికి ఒక కారణం ఉంది.

స్వాతంత్ర్యం వచ్చిన సమయం నాటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు.

అప్పటికి రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి పదవి చేపట్టలేదు. దీంతో రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీన రాజ్యాంగ అధిపతి అయిన రాష్ట్రపతి రిపబ్లిక్ డే నాడు మహోన్నత జెండాను ఆవిష్కరిస్తారు.

అయితే ఇక్కడ గమనించాల్సిన వ్యత్యాసం ఏమిటంటే..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి జెండాను లిఎగురవేస్తారు (Flag Hoisting).

గణతంత్ర దినోత్సవం నాడు రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు (Flag Unfurling) .

ఇంకొక వ్యత్యాసం ఏమిటంటే .. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల వేడుకలు రెండు వేర్వేరు ప్రదేశాల్లో జరుగుతాయి.

స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్ట్ 15 నాడు జెండా ఎగురవేసే కార్యక్రమం లిఎర్రకోటలోలి జరుగుతుంది.

గణతంత్ర దినోత్సవం జనవరి 26 నాడు లిరాజ్‌పథ్‌లోలి జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది.

ఈ విషయం ఇప్పటికీ చాలా మంది ఈ దేశ పౌరులకు తెలియదు.

కావున ఈ informationను share చేసి మన వాళ్లకి అవగాహన కల్పించడం మన బాధ్యతగా భావించండి. ముఖ్యంగా విద్యార్థులకు తెలియజేస్తారని ఆశిస్తున్నాను.

భారత్ మాతా కీ జై...

# ఉద్యమాల ఊపిరి వావిలాల గోపాలకృష్ణయ్య వర్ధంతి (ఏప్రిల్ 29)



ఖద్దరు పంచె, పొడుగు చేతుల చొక్కా, భుజం మీద కండువా, చేతిలో ఖద్దరు వెరసి గోపాల కృష్ణయ్య. సమాజం బాగుపడాలనీ నిరంతరం పరితపించిన రాజకీయ కురువృద్ధుడు, మానవతా వాది, నిరుపేదలకు ప్రతినిధి వావిలాల. వీరు సెప్టెంబర్ 17, 1906 న విజయదశమి రోజున గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి లో నరసింహం, పీరమ్మ లకు 3 వ సంతానంగా జన్మించారు. సహాయ నిరాకరనోద్యమం సమయంలో తిలక్, గాంధీజీ బోధనలకు ప్రభావితులై బాల్య దశలోనే సత్యాగ్రహం లో పాల్గొనడం వలన జైలు శిక్ష విధించబడింది. కానీ బాలుడు కనుక శిక్ష అమలు చేయలేదు. అప్పటికి ఆయన వయస్సు 13 సంవత్సరాలు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో 9 నెలలు, వ్యక్తి సత్యాగ్రహంలో 6 నెలలు, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బ్రిటిష్ విధానాల ను వ్యతిరేకించినందుకు ఒక సంవత్సరం, 1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో 6 నెలలు ఇలా అనేక పర్యాయాలు జైలు శిక్ష ను అనుభవించారు. 1933-34 గ్రామ పునరుద్ధరణ సంఘం ద్వారా హరిజన సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 1934 లో వార్ధా వెళ్లి అక్కడ ఆశ్రమంలో కొంతకాలం గడిపారు. 1952 లో తొలి శాసన సభ ప్రతిపక్ష సభ్యునిగా పనిచేశారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రెండుసార్లు, ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం 2 సార్లు శాసన సభకు సత్తెనపల్లి నుండి ఎన్నికైనారు. 1969 లో అధికార భాషా చట్టం రావడానికి వావిలాల వారే ప్రదానం. వివిధ ప్రజోద్యమాలలో పాల్గొన్నారు. సారా వ్యతిరేక ఉద్యమానికి అండగా నిలిచారు. 1974 లో ఏర్పాటైన అధికార భాషా సంఘానికి తొలి అధ్యక్షునిగా నియమించబడ్డారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, వంశధార ప్రాజెక్ట్ ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికా సంఘాలకు రాయబారం నడిపారు. కృష్ణా, గోదావరి జలాల పంపకం విషయంలో కూడా వావిలాల కీలక పాత్ర పోషించారు. 1946-47 మధ్య అజ్ఞాత వాసం గడిపారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావు తో కలిసి వయోజన విద్యా ప్రచారం చేశారు. కడ దాకా ఖాదీ వస్త్రాలను ధరించి గాంధీజీ ఆదర్శాలను తు.చ. తప్పకుండా పాటించి "ఆంధ్రా గాంధీ" గా ప్రశంసలు అందుకున్నారు. వీరు గొప్ప సాహితీవేత్త. దాదాపు 53 పుస్తకాలు రాశారు. 43 తెలుగులో 13 ఇంగ్లీష్ లో ఉన్నాయి. ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర, ఉస్మానియా, నాగార్జున విశ్వ విద్యాలయాలలో సెనేట్ సభ్యునిగా సేవలు అందించారు. 1929 లో కొంతకాలం 1932 లో కొంతకాలం ఆంధ్ర పత్రికలో సబ్ ఎడిటర్ గా పనిచేశారు. యువ ప్రాయంలో విద్యార్థి అనే పత్రికకు సంపాదకత్వం వహించారు. తరువాత జ్యోతి, సహకారం అనే పత్రికలకు కూడా ఎడిటర్ గా పనిచేశారు. భారతి పత్రికకు కూడా సహాయ సంపాదకునిగా చేశారు. అనేక పత్రికలకు విలేఖరిగా పనిచేశారు. 1925 సత్తెనపల్లి లో శారదా గ్రంథాలయం కొంతమంది యువకులను చేరదీసి స్థాపించారు. ప్రవేట్ గ్రంథాలయ సమీక్షా సంఘానికి అధ్యక్షులుగా పనిచేశారు. పూరిపాక, పాత సంచి, నిరాడంబర జీవనం అనేవి వావిలాల గోపాల కృష్ణయ్య ఆస్తి. స్వాతంత్రోద్యమ నుండి సారా వ్యతిరేక ఉద్యమం వరకు ఆయన లేని పోరాటం లేదు. ఆయన అజాత శత్రువు. ఆ జన్మ బ్రహ్మచారి. ఆయనకు తెలియని సమస్య లేదు, చదువని విషయం లేదు, లేవనెత్తని ప్రశ్న లేదు అంటే అతిశయోక్తి కాదు. 1968 లో ప్రపంచ శాంతి కి భారతదేశ ప్రతినిధిగా రష్యా పర్యటించారు. 1985 లో చైనా దేశంలో పర్యటించారు. ప్రవేటు గ్రంథాలయాల అభివృద్ధికి తగిన సూచనలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1978 లో వావిలాల అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించింది. ఆంధ్ర గ్రంథాలయఉద్యమానికి మూల కేంద్రమైన ఈ ప్రవేట్ గ్రంథాలయాల అభివృద్ధికి ఈ కమిటీ సూచనలు చేసింది. వీటిని అమలుపరచడానికి కూడా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది. కానీ ఎంతో విలువైన ఈ వావిలాల సంఘం సూచనలను మన రాష్ట్ర ప్రభుత్వం ఈనాటికీ కూడా అమలుజరుపక పోవడం దురదృష్టకరం. విరామ మెరుగకా శ్రమపడి ఈ గాంధేయ ప్రజా సేవకుడు ఆంధ్ర రాష్ట్రం , సంస్థలు , తుంగభద్ర ప్రాజెక్టు, మద్రాసు మంత్రులు, మన్యం, గ్రంథాలయం బిల్లు మొదలగు అనేక సమస్యల పై గళమెత్తి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ మద్య నిషేధ ప్రచార కమిటీ కి సారధ్యం వహించారు. ఆయనను సభలకు ఆహ్వానించే వారు రైలులో ఫస్ట్ క్లాస్ టికెట్ కొనబోయినా ఆయన తిరస్కరించే వారు. 1979 లో ఆంధ్రా విశ్వ కళా పరిషత్ 'కళా ప్రపూర్ణ' గౌరవంతో , 1992 భారత ప్రభుత్వ 'పద్మ భూషణ్' తో గౌరవించింది. వారి ఆశయాల కొనసాగింపునకై గుంటూరు లో 1991 నవంబర్ లో వావిలాల సంఘం ఏర్పాటైంది. వీరు శతాధిక సన్మానాలు అందుకున్నారు. 2003 ఏప్రిల్ 29 న హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో తుది శ్వాస వదిలారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.


Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా



♦ కోవిడ్-19లాగా ఉంటుంది.
♦ ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
ఇన్‌ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు
♦ గొంతునొప్పి
♦ జ్వరం 3-5 రోజులు
♦ దగ్గు 3 వారాలు
♦ ఆయాసం (కొద్దిమందిలో)
♦ చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :
♦ హ్యాండ్‌వాష్
♦ ఫేస్‌మాస్క్
♦ గుంపులకు దూరంగా ఉండాలి.
♦ తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
♦ ఎక్కువ నీరు తాగాలి.
♦ జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెట్‌మాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.




చేయకూడనివి
♦ షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
♦ పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
♦ యాంటిబయాటిక్స్ & మెడిసిన్
డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు
ఫోన్స్:9705432038, 7000164898, 8885834586

# విశాఖ రెస్టారెంట్‌లు

1. విండీస్ ఫ్యామిలీ రెస్టారెంట్, బీచ్ రోడ్డు
9848113366, 8985113366
2. హోటల్ న్యూ అనుపమ గ్రాండ్, మిథిలాపురి కాలనీ
9701874255, 9491400500
3. రెడ్ స్పైస్.. ది ఫుడ్ హౌస్
9849700112
4. సన్‌రైస్ రెస్టారెంట్, రుషికొండ
7674888978, 8374298989
5. అతిథి ఇన్, న్యూ రేసపువానిపాలెం
0891 2727567
6. బెస్ట్ వెస్ట్రన్, గాజువాక
929500521
7. దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2717300 - 305
8. అమరావతి హోటల్స్ & రిసార్ట్స్ డాబాగార్డెన్స్
98667 96491
9. ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్
0891 6688444
10. శ్రీ సాయిరాం పార్లర్, ద్వారకానగర్
0891 9763173
11. వాసన్ పోలి, సర్క్యూట్ హౌస్ ఎదురుగా
88859 79799
12. హోటల్ ఆల్ఫా, జగదాంబ
0891 2761818
13. హోటల్ దసపల్లా, జగదాంబ జంక్షన్
0891 2564825
14. హోటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2564444
15. హోటల్ కృష్ణ టవర్స్, రైల్వే న్యూకాలనీ
93955 54158
16. హోటల్ మేఘాలయ, ఆశీలమెట్ట
0891 2755141
17. ఆరెంజ్ హోటల్, సరస్వతి పార్కు జంక్షన్
0891 2515151
18. క్వాలిటీ ఇన్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6662666
19. రాయల్ పోర్టు హోటల్, ఆశీలమెట్ట
0891 6622888
20. సరోవర్ హోటల్, ద్వారకానగర్
0891 2755995
21. హోటల్ బెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6668666

# విద్యార్థులకు ఎం-చాట్‌లో శిక్షణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని సాయిసౌదాలో రైల్వే ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సుమారు 350 మంది 12వ తరగతి విద్యార్థులకు ఎం-చాట్ శిక్షణ ఇస్తున్నారు.ఈ కార్యక్రమం ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కొనసాగుతోంది! రైల్వే ఏరియా కమిటీ కన్వీనర్ పి మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

## పర్యాటక అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి
## ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఐటిడిఏ పరిధిలో జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. గురువారం అరకు వ్యాలీ మండలం పర్యటించారు. పద్మాపురం గార్డెన్ లో నిర్మిస్తున్న ట్రీ హట్స్, కొత్త వలస హెచ్ ఎన్ టిసిలో నిర్మిస్తున్న కాటేజీల నిర్మాణపు పనులను పరిశీలించారు. కాటేజీల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించారు. చాపరాయిగెడ్డ సుందరీకరణ పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. నిర్మాణపు పనులలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని చెప్పారు. నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డి ఇ సుబ్బారావు, మ్యూజియం మేనేజర్ మురళి, పద్మాపరం గార్డెన్ మేనేజర్ బొంజుబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# శిరీష జ్ఞాపకార్థం మెగా ఫోన్ విత్ మైకు వితరణ

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పరవాడ బి.సి కాలనీ కి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు పైల టి.వి అప్పారావు,లక్ష్మి దంపతుల కుమార్తె కీర్తిశేషులు శిరీష 13వ వర్ధంతి సందర్భంగా సుమారు 6వేలు రూపాయలు విలువ చేసే మెగాఫోన్ విత్ మైక్ ను స్థానిక మండల ఆఫీస్ సెంటర్ వద్ద గల దివ్యాంగుల భవిత కేంద్రానికి శుక్రవారం రాష్ట్ర సిఈసి సభ్యులు పైలా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురుపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, ఉప సర్పంచ్ బండారు రామారావు,,మండల వైసిపి అధ్యక్షుడు కోన రామారావు,జేసీఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైలా జూనియర్ అప్పలనాయుడు,, చీపురుపల్లి అప్పారావు పాల్గొన్నారు.



# శ్రీ క్షేత్రం లో గజలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రం లో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గజలక్ష్మి దేవికి పంచామృత అభిషేకాలు,అర్చన, ప్రత్యేక పూజలు గమనించారు.వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు ,చామర్తి రమేష్ ఆచార్యులు సంయుక్తంగా గజలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు .ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ ఉమాదేవి దంపతులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక పౌర్ణమి స్వచ్ఛంద సంస్థ గురువారం.పేద విద్యార్థులకు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష స్టడీ మెటీరియల్ పంపిణీ చేసింది పూడిమడక రోడ్ లోని కళ్యాణి నర్సింగ్ హెూమ్ మేడ్ పై పౌర్ణమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఉచిత పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షా శిక్షణ కార్యక్రమం జరుగుతుంది సంస్థ వ్యవస్థాపకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ కేకేవిఎ నారాయణరావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు లీడర్ పత్రికా సంపాదకులు వివి రమణమూర్తి సమకూర్చిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు అందజేశారు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఆదికోటి బుద్ధ సోమేశ్వరరావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంపు నిర్వహణ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** వెంకట చలపతి నర్సింగ్ హెూమ్ కాకినాడ అధినేత డాక్టర్.కె.విష్ణుమూర్తి పిఠాపురంలో రామా థియేటర్ ఎదురుగా గల కుమారస్వామి గుడి నందు ప్రతీ గురువారం ఉ.9.30 నుండి 11.30 వరకు అనేక రోగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచిత వైద్య సేవలు అందిస్తామని శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం నందు జరిగిన అనేక మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశంలో అవగాహన కల్పించి, త్వరలోనే పిఠాపురం నందు అనేకమంది వైద్య నిపుణులు సహకారముతో మెగా మెడికల్ కేంపు నిర్వహించే ప్రయత్నాలు చేస్తున్నామని తెలియచేసారు. సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు మెడికల్ కేంపు నిర్వహణకు తమవంతు సహాయ సహకారాలు అందించగలమని తెలియచేస్తూ డా.విష్ణుమూర్తి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వెన్నపు చక్రధర్ రావు, కె.వి.వి.యస్.ప్రసాదరావు, కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్,కొమనాపల్లి అప్పారావు,మేకా మన్మధరావు,అడబాల హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# తాడి గ్రామాన్ని తక్షణమే తరలించాలి!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం తాడి గ్రామాన్ని తరలించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం చిన్న తాడి గ్రామంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 2022 పైడివాడ అగ్రహారంలో పట్టాల పంపిణీ సందర్భంగా తాడి గ్రామాన్ని15 రోజుల్లో తరలిస్తామని హామీ ఇచ్చి నేటికీ సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నిరసన ర్యాలీ చేపట్టడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తరలించడానికి గ్రామ సభ పెట్టడం గాని రీ సర్వే నిర్వహించడం కానీ చేయకుండా మరో కాలుష్య కుంపటిని గ్రామం పై పెట్టడానికి ల్యాండ్ ఫిల్లింగ్ కోసం నిమిత్తం 50 ఎకరాలకు స్థలాన్ని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం రాంకీ యాజమాన్యానికి అనుకూలంగా జీవో ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గ్రామాన్ని తరలించడానికి చిత్తశుద్ధి లేకపోవడం విచారకరమన్నారు. ప్రజల సమక్షంలో బహిరంగ సభ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం దుర్మార్గం అన్నారు వెంటనే ల్యాండ్ ఫిల్లింగ్ నిమిత్తం కేటాయించిన 50 ఎకరాల స్థలాన్ని రద్దు చేయాలని గ్రామాన్ని వెంటనే తరలించడానికి చర్యలు చేపట్టాలని గ్రామసభ నిర్వహించాలని ప్రస్తుత విలువ ప్రకారం ఇప్పుడున్న మార్కెట్ విలువ ప్రకారం ఇంటికి ధర కట్టించాలని 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేసి గ్రామాన్ని తరలించడానికి చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. గ్రామాన్ని తరలించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గుర్రం నూకరాజు, కే రాము, పి సత్యవతి ,జి నరసింహ, జి లక్ష్మి, సింధు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పరిశోధన ఫలితాలు గ్రామీణ ప్రాంతం వారికి చేరాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరిశోధన ఫలితాలు గ్రామీణ ప్రాంతంలోని యువతి యువకులకు అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ కె కృష్ణమోహన్ రిజిస్ట్రార్ ఆంధ్ర యూనివర్సిటీ తెలియజేశారు. డాక్టర్ ఎం సురేష్ మీనన్ పిడిఎఫ్ స్కాలర్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్మెంట్, తన పరిశోధన పత్రాన్ని అంతర్జాతీయ సెమినార్లో సమర్పించిన పత్రం"సంప్రదాయ క్లాస్రూమ్ టూ ఆన్లైన్ క్లాస్రూమ్ కోవిడ్ సమయం లో అనే అంశంపై సమర్పించిన పత్రం గురించి తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సెమినార్ NTPC group of colleges & UK awards United Kingdom & GAD teaching learning centre , University of Delhi సంయుక్తంగా నిర్వహించిన ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ హైయ్యర్ ఎడ్యుకేషన్ పేరుతో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో డాక్టర్ ఎం సురేష్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ విధానంలో రూరల్ ప్రాంతంలోని యువతీ యువకులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టెక్నాలజీ సదుపాయాలన్నీ కూడా గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి చేయవలసిన అవసరముందని అదేవిధంగా నెట్వర్క్ ఇంటర్నెట్ కు సంబంధించినటువంటి గ్రామీణ ప్రాంతంలో ఉచితంగా అందజేయాలని ఈ సందర్భంగా తన సమర్పించిన పత్రంలో పేర్కొన్నారు అదేవిధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు సక్రమంగా జరిగితే 2030 నాటికి 30% విద్య అంతా కూడా ఆన్లైన్లో జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతీ యువకులు టెక్నాలజీ నేర్చుకోవలసిన స్కిల్స్ ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ కె కృష్ణమోహన్ మరియు prof. డి.వి.ఆర్ మూర్తి, పరిశోధన పత్రాన్ని సమర్పించిన డాక్టర్ ఎం సురేష్ మీనన్‌ను అభినందించారు.



# ఈ వేసవిలో భయంకరమైన ఎండలు నుండి మిమ్మల్ని చల్లగా ఉంచే స్మూతీస్!



వేసవి సీజన్‌లో మనం తాజాగా ఉండటానికి అనేక మార్గాలను వెతుక్కుంటాము. చర్మం మరియు శరీరం యొక్క బాహ్య సంరక్షణతో పాటు, శరీరాన్ని అంతర్గతంగా చల్లబరచడం కూడా చాలా ముఖ్యం. అటువంటి పరిస్థితిలో సీజనల్ పండ్లను వినియోగించి తయారుచేసే పానీయాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

సీజనల్ ఫ్రూట్స్ (5 స్మూతీ వంటకాలు) సహాయంతో తయారుచేసిన స్మూతీలు డీహైడ్రేషన్ ను నివారించడానికి మరియు శరీరాన్ని ఫిట్ గా ఉంచడానికి ఒక గొప్ప ఎంపిక. ఈ స్మూతీస్ తాగ డం వల్ల ఎక్కువ సేపు ఆకలి అనిపించదు. దాంతో ఈజీగా బరువు కూడా తగ్గవచ్చు. దీనితో పాటు మన శరీరానికి అనేక పోషకాలు కూడా అందుతాయి.

కొబ్బరి మామిడి షేక్ ఈ షేక్ చాలా రుచికరమైనది మరియు నింపి కూడా ఉంటుంది. ఈ షేక్ సిద్ధం చేయడానికి, కొన్ని విత్తనాలను రాత్రంతా నీటిలో నానబెట్టండి. ఇది ఈ పానీయం అద్భుతమైన అల్పాహారంగా మారుతుంది. వేసవి వేడి నుండి మీ శరీరాన్ని రక్షిస్తుంది.

**కావాల్సినవి:** చియా విత్తనాలు - 2 టేబుల్ స్పూన్లు, కొబ్బరి పాలు - 1 కప్పు, వెనీలా ఎసెన్స్ - 1/2 టీస్పూన్, మామిడికాయ - 1/2 కప్పు.కొబ్బరి తురుము - 1/2 tsp

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

బెర్రీ బనానా స్మూతీ ఈ స్మూతీలోని బెర్రీస్‌లో యాంటీ ఆక్సిడెంట్ అయిన విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అలాగే ఈ స్మూతీ జీవక్రియను మెరుగు పరుస్తుంది మరియు బరువు తగ్గడంలో మరియు బరువు నిర్వహణలో సహాయ పడుతుంది.

కావాల్సిన పదార్థాలు: లి అరటిపండు - 1, స్ట్రాబెర్రీలు - 1/2 కప్పు, బ్లూబెర్రీ - 1/2 కప్పు, రాస్ప్బెర్రీస్ - 1/2 కప్పు, యాపిల్ - 1, బాదం పాలు - 1 కప్పు.

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

ఆరెంజ్ అల్మండ్ స్మూతీ ఈ స్మూతీ కాస్త డిఫరెంట్ టేస్ట్ అయినప్పటికీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ స్మూతీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. శరీరంలో జీవక్రియను పెంచే పదా ర్థాలు కూడా ఇందులో పుష్కలంగా ఉంటాయి.

**కావాల్సిన పదార్థాలు:** ఒలిచిన ఆరెంజ్ - 1, వెనీలా ఎసెన్స్ - 1 టేబుల్ స్పూన్, తేనె - 1 టేబుల్ స్పూన్, బాదం పాలు - 1/4 కప్పు, గ్రీక్ యోగర్ట్ - 1/4 కప్పు, ఐస్ - 1/2 కప్పు

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

పైనాపిల్ చియా సీడ్ స్మూతీ పైనాపిల్‌తో పాటు చియా సీడ్స్‌ను జోడించడం వల్ల ఈ స్మూతీ ప్రత్యేకంగా నిలుస్తుంది. మరియు ఈ స్మూతీ ఒక అద్భుతమైన ఉదయం పానీయం. ఈ పానీయం చేయడానికి చియా విత్తనాలను రాత్రి నిద్రపోయే ముందు నానబెట్టండి.

**కావాల్సిన పదార్థాలు:** చియా విత్తనాలు - 1 టేబుల్ స్పూన్, కొబ్బరి పాలు - 1 కప్పు, పైనాపిల్ ముక్కలు - 1 కప్పు, గ్రీక్ యోగర్ట్ - 1/2 కప్పు, కొబ్బరి తురుము - 1 టేబుల్ స్పూన్.

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

చాక్లెట్ బనానా ఆల్మండ్ బటర్ స్మూతీ చాక్లెట్ బనానా స్మూతీలో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది మరియు అద్భుతమైన రుచిని ఇస్తుంది.

**కావాల్సిన పదార్థాలు:** బాదం పాలు - 1 కప్పు, అరటిపండు - 1, చాక్లెట్ సిరప్ - 1 టేబుల్ స్పూన్, బాదం వెన్న - 1 టేబుల్ స్పూన్, ఐస్ - 1 పిడికెడు.

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

బనానా ఓట్ స్మూతీ బనానా ఓట్ స్మూతీ ఒక రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన పానీయం. ఇందులో ప్రొటీన్లు, కరిగే ఫైబర్, గుండె-ఆరోగ్యకరమైన మరియు శక్తిని ఇచ్చే పోషకాలు అధికంగా ఉంటాయి. మీరు ఈ స్మూతీకి మీకు ఇష్టమైన స్ట్రాబెర్రీ, పీచు లేదా పైనాపిల్‌ను కూడా జోడించవచ్చు.

కావాల్సినపదార్థాలు: ఓట్స్ - 1/4 కప్పు, తక్కువ కొవ్వు పెరుగు - 1/2 కప్పు, అరటిపండు - 1, బాదం పాలు - 1/2 కప్పు, తేనె - 1 టేబుల్ స్పూన్, బెరడు పొడి - 1/4 tsp

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

చాక్లెట్ బనానా స్మూతీ చాక్లెట్ బనానా స్మూతీలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. మరియు ఇది పెద్దలు మాత్రమే కాకుండా పిల్లలు కూడా ఆనందించే రుచికరమైన పానీయం. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

కావాల్సిన పదార్థాలు: అరటిపండు - 1, బాదం - 10, బాదం పాలు - 1 కప్పు, గ్రీక్ యోగర్ట్ - 1 కప్పు, కోకో పౌడర్ - 1 టేబుల్ స్పూన్, స్ట్రాబెర్రీలు లేదా బెర్రీలు - 1 కప్పు, బాదం లేదా వేరుశెనగ వెన్న - 1 టేబుల్ స్పూన్, కొబ్బరి తురుము - 1 టేబుల్ స్పూన్

**రెసిపీ:** పైన చెప్పిన పదార్థాలన్నింటినీ మిక్సీ/బ్లెండర్ లో వేసి బాగా గ్రైండ్ చేసి తాగాలి.

# ఈ కొద్దిపాటి ఆహారపదార్థాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది



మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మీరు ప్రతిరోజూ ఎంత వ్యాయామం చేసినా, సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. రోగనిరోధక శక్తి బలంగా ఉంటే, వివిధ వ్యాధుల నుండి రక్షించబడవచ్చు. మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందించే అటువంటి ఆహారాన్ని మనం ప్రతిరోజూ తినాలి. ముఖ్యంగా వాతావరణం మారినప్పుడు శరీరం అధ్వాన్నంగా మారుతుంది కాబట్టి ఈ సమయంలో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం.

కొన్ని రోగనిరోధక శక్తిని పెంచే సూపర్‌ఫుడ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి మరియు మన శరీరానికి చాలా పోషకాలను అందించగలవు. రోజువారీ ఆహారంలో ఏ ఆహారాలు చేర్చుకోవాలో తెలుసుకోండి.

పుచ్చకాయ శరీరాన్ని చల్లగా ఉంచడం మొదలు అనేక వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఈ పండులో దాదాపు 90 శాతం నీరు. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది మరియు శక్తిని పెంచుతుంది. అదనంగా, పుచ్చకాయలో లైకోపీన్, విటమిన్ సి మరియు కెరోటినాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయి.

నేరేడు పండ్లు బ్లాక్ జామ్‌లో 80 శాతం నీరు మరియు 16 శాతం కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో విటమిన్ సి, పాలీఫెనాల్స్ మరియు యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మీరు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నేరేడు పండ్లు తినవచ్చు.

మామిడి పండ్లలో రారాజు! మామిడిలో బీటా కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం మరియు మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఇందులో ఉండే అధిక పీచు పదార్థం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లలో పొటాషియం, మెగ్నీషియం మరియు మాంగిఫెరిన్ కూడా పుష్కలంగా ఉంటాయి, ఇవి వడదెబ్బను నివారిస్తాయి.

సొరకాయలో కూడా చాలా నీరు అధికంగా ఉంటుంది. ఇది కాకుండా, సొరకాయలో విటమిన్ సి, బి కాంప్లెక్స్, విటమిన్ కె, విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఐరన్, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్ మరియు ఫైబర్ ఉన్నాయి. ఈ పోషకాలన్నీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి మరియు జీర్ణక్రియకు సహాయపడతాయి.

కొబ్బరి నీళ్ళు కొబ్బరినీళ్ళలో కేలరీలు మరియు కార్బోహైడ్రేట్లు చాలా తక్కువగా ఉంటాయి. కోకనట్ వాటర్ లో పొటాషియం, సోడియం మరియు మెగ్నీషియం ఉన్నాయి, ఇవి మన శరీరానికి ఖనిజాలను అందిస్తాయి మరియు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి.

తులసి గింజలు తులసి గింజల్లో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఆల్ఫా-లినోలెయిక్ యాసిడ్ మరియు ఫైబర్ ఉన్నాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి మరియు జీర్ణక్రియలో సహాయపడతాయి.

పుల్లని పెరుగు ఒక అద్భుతమైన ప్రొబయోటిక్ ఆహారం మాత్రమే కాదు, కాల్షియం మరియు ప్రోటీన్ల యొక్క మంచి మూలం, ఇది దంతాలు మరియు ఎముకలను నిర్మించడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, పుల్లని పెరుగు జీర్ణక్రియకు సహాయపడుతుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను మరియు బరువును తగ్గిస్తుంది.

సత్తుపిండి శనగపిండితో చేసిన చెక్కిలాల్లో ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. దీనిని పానీయంగా కూడా తీసుకోవచ్చు లేదా లడ్డూలు మరియు పరాటాలుగా తయారు చేసుకోవచ్చు.

# ఎసిడిటీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా?



వేసవిలో కడుపుబ్బరం మరియు అసిడిటీ నుంచి ఉపశమనం పొందే ఆహారాలు: వేడి సీజన్ మొదలైంది.. వేసవిలో ప్రజలు డీహైడ్రేషన్, చెమటలు పట్టడంతో పాటు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా వేసవిలో వేడి కారణంగా శరీరంలో ఎలక్ట్రోలైట్స్ బ్యాలెన్స్ కాకపోతే చాలా సమస్యలు వస్తాయి. దీని కారణంగా కడుపు ఉబ్బరం, ఎసిడిటి సమస్యలు వస్తున్నాయి.దీన్ని సహజంగా కడుపులో వేడి చేసిందని అంటారు.

వేసవిలో అనేక కడుపు సమస్యలతో ప్రజలు ఫిర్యాదు చేస్తారు.. వేసవిలో సరైన జీర్ణక్రియ లేకపోవడం, కడుపు సమస్యలు జరగడం ప్రారంభిస్తుంది. చాలా మందికి హీట్ రావడంతో వాంతులు, లూజ్ మోషన్ సమస్య.. ఎండవేడిమి అనేక సమస్యలను కలిగిస్తుంది. ఇందులో ఎసిడిటీ సమస్య ఎక్కువగా వేధిస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఎసిడిటీ సమస్య నుండి బయటపడటానికి ఇంటి నివారణలు అనుసరించవచ్చు.

1. మెంతులు, సోంపు గింజలు మెంతి, సోంపు గింజల్లో ఉండే గుణాలు మధుమేహాన్ని నియంత్రించడానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో శరీరానికి కావాల్సిన చాలా రకాల పోషకాలు లభిస్తాయి. కాబట్టి పొట్టలో పేగులను ఆరోగ్యంగా ఉంచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. దీని కోసం మెంతి గింజలను రాత్రి నానబెట్టి, ఉదయాన్నే ఈ నీటిని తాగండి. ఇలా ప్రతి రోజూ చేస్తే వేసవిలో హెల్తీగా ఉంటారు.

2. కొబ్బరి వేడి వాతావరణంలో కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఎసిడిటీ సమస్య దూరమవుతుంది. కొబ్బరి నీళ్లలో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. కొబ్బరి నీళ్లలో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు సమస్యల నుండి ఉపశమనం పొందుతుంది. అలాగే కొబ్బరి నీళ్లు తాగడం వల్ల మలబద్ధకం దూరమవుతుంది.

3. మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీ నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.. మజ్జిగ వేసవి కాలంలో పొట్టను చల్లగా ఉంచుతుంది మరియు ఇందులోని సహజ బ్యాక్టీరియా కడుపులో అధిక మొత్తంలో యాసిడ్ ఏర్పడకుండా చేస్తుంది. మజ్జిగ తాగడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. వేడివేడిగా భోజనం చేసిన తర్వాత మజ్జిగ తీసుకుంటే ఎసిడిటీ సమస్య దూరమవుతుంది.

4. అల్లం జీర్ణక్రియ, పొట్టకు సంబంధించిన సమస్యలతో బాధపడేవారు తప్పకుండా అల్లం, దోసకాయ రైతా ఆహారంలో తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఇందలో బ్లాక్ సాల్ట్ మిక్స్ చేసి తీసుకుంటే రెట్టింపు ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

5. అరటి అరటిపండు తింటే ఎసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది.. పొట్ట సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే రోజుకు ఒక అరటిపండు తినాలి. అరటిపండులో ఉండే పొటాషియం పొట్టలో అధిక అమ్లత్వం ఏర్పడకుండా నిరోధిస్తుంది, ఇది శరీరంలోని pH స్థాయిని తగ్గిస్తుంది. అరటిపండులో ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటుంది, ఇది మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.

6. తాటి ముంజలు వేసవిలో టెట్టీ తినడం వల్ల నీటి లోటు తీరుతుంది..టెటీలో ఉండే యాంటీ-ఆక్సిడెంట్లు మరియు ఫైబర్ యాసిడ్ రిఫ్లక్స్ మరియు కడుపు సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. తాటి కడుపుని చల్లగా ఉంచుతుంది మరియు దానిలోని నీరు శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి మరియు pH స్థాయిని తగ్గిస్తుంది.

7. చల్లని పాలు చల్లటి పాలు తాగడం వల్ల ఎసిడిటీ నుంచి బయటపడవచ్చు. చల్లని పాలు కడుపులోని అమ్లాన్ని గ్రహిస్తుంది. పాలు గ్యాస్ట్రిక్ వ్యవస్థలో గుండెల్లో మంట లేదా చికాకు కలిగించవు. మీకు గుండెల్లో మంట లేదా వేడిలో యాసిడ్ ఏర్పడినట్లు అనిపించినప్పుడల్లా ఒక గ్లాసు చల్లని పాలు తాగండి. కాబట్టి ఉపశమనం ఉంటుంది.

8 పుదీనా వాటర్ పుదీనా ఆకుల్లో ఉండే ఔషధ గుణాలు తీవ్ర పొట్ట సమస్యలను నుంచి ఉపశమనం కలిగించేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే గుణాలు శరీర బరువును కూడా తగ్గిస్తాయి. పుదీనా ఆకులు, దోసకాయ ముక్కలను నీళ్లలో వేసి బ్లెండ్ చేసి, అందులో నిమ్మరసం వేసి కలుపుకుని తాగాల్సి ఉంటుంది. ఇలా వేసవిలో తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. జీర్ణక్రియ సమస్యలు కూడా దూరమవుతాయి.

# ఆయుర్వేదంలో ఈ నాలుగు పండ్లను అమృత ఫలాలు అంటారు

ఆయుర్వేదంలో ఫలాలకు చాలా ప్రాముఖ్యత ఉంది. అనేక ఫలాలను మందుల్లో భాగంగా వాడుతూ ఉంటారు. ముఖ్యంగా ఆయుర్వేదంలో కొన్ని ఫలాలను ఔషధ ఫలాలుగా గుర్తించి వాటి ప్రాశస్త్యాన్ని వివరించారు. పురాతన కాలం నుంచి కూడా మన పెద్దలు ఆ ఫలాలను సీజన్ వచ్చినప్పుడల్లా తినాలని సూచిస్తూ ఉన్నారు. సీజన్ వారిగా ఆ ఫలాలను తినడం ద్వారా అనేక వ్యాధుల నుంచి మన శరీరాన్ని కాపాడుకోవచ్చు.

**ఉసిరికాయ:** ఉసిరికాయను సంస్కృతంలో ఆమ్లా అని అంటారు. ఉసిరికాయలో ఉండని ఔషధ గుణాలు ప్రపంచంలో మరి ఏ పండులోనూ ఉండవు. ఉండవు. ప్రపంచంలోనే అత్యంత అధిక మొత్తంలో సి విటమిన్ ఉన్న ఏకైక పండు ఉసిరికాయ. అలాగే ఉసిరికాయలో రోగనిరోధక శక్తిని పెంచే అనేక లక్షణాలు ఉన్నాయి. అందుకే దీన్ని త్రిఫల చూర్ణం లో కూడా కలుపుతారు. ఉసిరికాయ రసం తాగడం ద్వారా అనేక వ్యాధులనుంచి బయటపడే అవకాశం ఉంది. ముఖ్యంగా కఫ సంబంధితమైన వ్యాధులు మీ దరికి చేరవు.



**నేరేడు పండు:** నేరేడు పండును జంబు ఫలం అని కూడా అంటారు. నేరేడు పండులో ఉండండి ఔషధ గుణాలు మరే ఇతర పండులోనూ ఉండవు అంటే ఆశ్చర్యపోతారు. నేరేడు పండు డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు అమృతం అనే చెప్పాలి. నేరేడు పండును డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు తినడం ద్వారా వారు షుగర్ ను కంట్రోల్లో పెట్టుకోవచ్చు అదేవిధంగా నేరేడు పండు గింజలను చూర్ణం చేసి ఆ పొడిని కషాయం చేసుకొని తాగితే మీ షుగర్ వెంటనే కంట్రోల్ లోకి వస్తుంది.

**జామకాయ:** జామకాయలు ఉన్న పోషకాలు యాపిల్ పండులో కూడా ఉండవు. అందుకే జామకాయను ఆయుర్వేదంలో ప్రముఖ స్థానం కలిగించారు. ముఖ్యంగా జామకాయలోని ఫైబర్ మీ శరీరంలో జీర్ణ సంబంధిత వ్యాధుల నుంచి కాపాడుతుంది అదేవిధంగా డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు తినగలిగే పండ్లలో జామకాయ ఒకటి. పచ్చి జామకాయలను తినడం ద్వారా నోటి అల్సర్ ల నుంచి ఉపశమనం పొందవచ్చు. అదే విధంగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు జామకాయలను తినడం ద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తొలగించుకోవచ్చు.

**దానిమ్మ పండు:** దానిమ్మ పండులో రక్తాన్ని పెంచే అనేక గుణాలు ఉన్నాయి. అందుకే నీరసంగా ఉన్నవారు రక్తహీనతతో బాధపడేవారు దానిమ్మ పండు రసాన్ని తాగితే త్వరగా శరీరంలో రక్తం పడుతుందని ఆయుర్వేదం చెబుతోంది. దానిమ్మకాయలో ఉన్న సుగుణాలు అంతా ఇంతా కావు. చర్మవ్యాధులు సైతం రాకుండా కాపాడే గుణం దానిమ్మ పండులో ఉంది. అదేవిధంగా షుగర్ వ్యాధిగ్రస్తులు సైతం తినగలిగే పనులలో దానిమ్మ కూడా ఒకటి. దానిమ్మ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది అందుకే గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు దానిమ్మను శుభ్రంగా తినవచ్చు.

# జీలకర్రతో ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో తెలిస్తే ఆశ్చర్యపోతారు..!



సాధారణంగా జీలకర్ర అనేది ప్రతి వంటింట్లో ఉండేది. దానిని ప్రతి కూరల్లో వాడుతుంటారు. జీలకర్ర లేని ఇల్లు అంటూ ఉండదేమో. అయితే జీలకర్ర ఆరోగ్యానికి ఎంతో మంచిదంటున్నారు వైద్య నిపుణులు. ఇందులో ఔషధ గుణాలు చాలా ఉన్నాయి. చలికాలంలోనే కాకుండా ఏ కాలంలో అయినా ఎన్నో వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అందుకే జీలకర్రను నేరుగా కాకుండా.. నీళ్లతో కలిపి తీసుకుంటే చాలా ప్రయోజనాలు కలుగుతాయి అని చెబుతుంటారు వైద్య నిపుణులు. ఆరోగ్యంగా ఉండడానికి వాకింగ్, వ్యాయామం వంటివి చేయడానికి సమయం సరిపోవడం లేదు. చిన్న వయస్సులో శరీరం మనకు సహకరించడం మానేస్తుంది. కొన్ని సార్లు మనం పూర్తిగా మెడిసిన్ మీద ఆధారపడుతుంటాం.

వంట గదిలోనే ఎన్నో పదార్థాలుఎన్నో వ్యాధుల నుంచి కాపాడుతున్నాయి. వంటింట్లో ఉండే జీలకర్రతో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో జీలకర్ర చాలా ఉపయోగపడుతుంది. ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వివిధ రకాల వ్యాధుల నుంచి బయటపడవచ్చు. శ్వాస కోశ వ్యవస్థపై ఎఫెక్ట్ జీలకర్ర నీరు శ్వాస వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. జీలకర్రతో ఎన్నో ఆరోగ్య ఉపయోగాలున్నప్పటికీ పరిమితంగానే తీసుకోవాలి. ఎక్కువ వాడితే కొన్ని ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం కూడా ఉందంటున్నారు. రక్తపోటును కంట్రోల్ జీలకర్ర నీటిలో చాలా పొటాషియం ఉంటుంది. నిత్యం జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు ఎప్పుడూ కంట్రోల్లో ఉంటుంది.

**గర్భధారణ సమయంలో..** గర్భధారణ సమయంలో జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ చాలా బలంగా మారుతుంది. గర్భిణీలు జీలకర్ర నీటిని తాగడంతో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, జీర్ణక్రియకు అవసరమైన ఎంజైములు ఉద్దీపనగా పని చేస్తుంటాయి. మధుమేహాయగ్రస్తులకు జీలకర్ర నీళ్లు చాలా మేలు చేస్తాయట. మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజూ ఖాళీ కడుపుతో జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ కంట్రోల్లో ఉంటాయి. జీలకర్ర శరీరంలో ఇన్సులిన్ ని ఉత్పత్తి చేస్తుంది. కారణంగా రక్తంలో చక్కర స్థాయి నియంత్రణలో ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

**జీలకర్రలో ఫైబర్..** అయితే జీలకర్రలో ఫైబర్ పుష్కలంగా ఉంటుందని వివరిస్తున్నారు నిపుణులు. రోగ నిరోధక శక్తిని బాగా పెంచుతుంది. నిత్యం జీలకర్ర నీటిని తీసుకోవడం వల్ల నిరోధకశక్తి బలంగా తయారవుతుంది. చాలా రకాల వ్యాధులతో పోరాటం ద్వారా మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.

# మన్యం నుండి మైదాన ప్రాంతానికి పశువుల అక్రమ రవాణా



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మన్యం నుండి మైదాన ప్రాంతానికి అక్రమార్కులు పశువులను యదేచ్ఛగా అక్రమ రవాణా చేస్తున్నారు. కట్టడి చేయవలసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో వారు మరింత రెచ్చిపోతున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు పాడేరు మండలం గుత్తుల పుట్టు నుంచి జిమాడుగుల, చింతపల్లి, రింతాడ, పెదవలస మీదుగా పశువులను మైదాన ప్రాంతంలో ఉన్న గోవద శాలలకు తరలిస్తున్నారు. ప్రస్తుతం మన్య ప్రాంతంలో గోవులను కాసేందుకు సరైన ప్రదేశాలు లేకపోవడం, వాటికి సరిపడా పశుగ్రాసం అందించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం, వ్యవసాయ పనులలో సమూల మార్పులు వచ్చి పశువుల స్థానంలో యంత్రాలు ఉపయోగించడం వంటి అనేక కారణాలతో రైతులు తమ వద్ద ఉన్న పశువులను విక్రయించేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. దీనిని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యాపారులు పశువులను మన్యంలో కొనుగోలు చేసి మైదాన ప్రాంతంలో ఉన్న గోవద శాలలకు తరలిస్తున్నారు. అభం శుభం తెలియని మూగజీవాలను గోవద శాలలకు తరలించడం అమానుషమని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొందరు కోరుతున్నారు.

# సీనియర్ సిటిజన్స్‌కు రైలు టికెట్లలో రాయితీలను పునరుద్ధరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేష న్ అధ్యక్షులు బల్లా నాగభూష ణము ఆధ్వర్యంలో రైళ్లలో ప్రయాణించే " సీనియర్ సిటిజన్స్‌కు రైల్ టికెట్లలో ఉన్న అన్ని రాయితీలను తిరిగి పునరిద్ధ రించాలని డిమాండ్ చేస్తూ స్థానిక మెయిన్ రోడ్ లో గల శ్రీ రామాలయం వద్ద ప్లకార్డులతో నిరశన ప్రదర్శన నిర్వహించి అనంతరం స్థానిక ఎం.పి. కార్యాలయం లో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి.సత్యవతి కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భముగా బల్లా నాగభూష ణము మాట్లాడుతూ కరోనా మహమ్మారి కారణముగా దేశములో గల అన్ని రైళ్లు నిలుపుదల చేయడం తదుపరి కరోనా తగ్గు ముఖం పట్టిన తరువాత మరల సీనియర్ సిటిజన్స్ కువర్తించే ఈ రైల్ టికెట్లలో వారికి టికెట్ రాయితీల ను ఇంతవరకు పునరిద్ధరించ కుండా తాత్సారం చేయడం ఎంతో విచారకరం అని మరీ ముఖ్యంగా " సీనియర్ సిటిజన్స్ " లకు ఈ రాయితీలను ఎత్తివేయడం వలన పూర్తి టికెట్ ఛార్జి చెల్లించి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కేంద్ర ప్రభుత్వం,భారతీయ రైల్వే శాఖ,గౌరవ ప్రధాన మంత్రిశ్రీ నరేంద్ర మోడీ గారు,కేంద్ర రైల్వే శాఖ మంత్రి వర్యులు ఈవిషయం పై స్పందించి మానవతా దృక్ఫధము తో పునరాలోచించి మరల ఈ రైల్ టికెట్లలో సీనియర్ సిటిజన్స్‌లకు ఈ రాయితీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూన్నామని అన్నారు. వినతి పత్రం పై ఎం.పి.డాక్టర్ శ్రీమతి బి వి.సత్యవతి స్పందించి తగు చర్యలకై నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని నాగభూష ణము తెలి పారు.ఈ కార్యక్రమం లో సిద్దార్థ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వినకోట నీలేశ్ గుప్తా,సహాయ కార్యదర్శి అల్లాడ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు రొబ్బి మల్లేశ్వర రావు,పట్నాల కృష్ణ మోహన్,పిరాట్ల నరసింహ మూర్తి, కుంచా చిన్ను,కచ్చర్ల వెంకటప్పారావు బాబు తదితరులు పాల్గొన్నారు.


Sugar Free **Fitearly** | నడివయస్కులకు దివ్య శక్తి **ఫిట్ ఎర్లీ** | थकावट से सत्वर उपसमन **फिट एर्ली**

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

**మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?**

**దిగులు చెందకండి.**

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

**ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179**

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052



**SREE VIJAYA REAL ESTATES**
is promoted by experienced team of professionals having Successfully finished a number of Real Estate ventures for a decade.






తిరుపతిలో మీకోసం ఒక అందమైన ఉద్యానవనంలో

**ప్రశాంతమైన నివాసం.**

తిరుపతి బస్ కాంప్లెక్స్ నుంచి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో 14 ఎకరాల సువిశాల ఉద్యానవన ప్రాంగణంలో అన్ని విధముల వసతి సౌకర్యాలతో కేవలం 35 లక్షల రూపాయలకే ( ప్రతీ రూమ్‌లోను 1.5 టన్ ఏసీ, డబుల్ కాట్ మంచం మరియు పరుపు, హాలులో సోఫా, సెంటర్ టేబుల్, కిచెన్‌లో గ్యాస్ మరియు వంట పాత్రలు, బాత్‌రూమ్‌లలో గీజర్ వంటి సౌకర్యాలు, క్లబ్ హౌస్, పూర్తి సెక్యూరిటీ, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, మల్టీ పర్పస్ హాల్, సీసీ కెమేరా పర్యవేక్షణ, ఇంటర్ కామ్, ఇండోర్ గేమ్స్, రక్షిత మంచినీరు, నడక దారి, అన్ని రకముల రవాణా సౌకర్యాలు) పూర్తిగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దబడిన డబుల్ బెడ్‌రూమ్ రిసార్ట్‌ను వెంటనే సొంతం చేసుకోండి. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ అనుమతితో శరవేగంతో నిర్మితమవుతున్న ప్రశాంతి నగర్‌లో ఒక అందమైన, ఆధునికమైన నివాసం లేదా రిసార్ట్‌ను కొనడం ద్వారా మీరు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఆధ్యాత్మికమైన, ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని పొందవచ్చు.

విశాఖ నగరంలో విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక తిరుపతిలోని ఈ ప్రాజెక్టుకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది.

మరిన్ని వివరాలకు సంప్రదించండి:

**9393949345 లేదా 8247526179**

ఇప్పటి వరకు 40 యూనిట్లతో ఒక బ్లాక్ నిర్మాణం పూర్తికాగా రెండవ బ్లాక్ నిర్మాణ దశలో ఉంది.

Sree infra & శ్రీ విజయ రియల్ఎస్టేట్స్

# 24B/10/35, Panuganti vari st, RR pet, Eluru. W.G.dist.

Contact :


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488